## రాజన్నను దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



2లో...

వేములవాడ, ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు దర్శించుకున్నారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా బుధవారం ఉదయం 11.03 నిమిషాలకు వేములవాడ రాజన్న గుడి చెరువులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు సిఎం చేరుకున్నారు.


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 21, నవంబర్ 2024 | 16 పేజీలు


# రాజన్న ఆలయ అభివృద్ధి బాధ్యత నాదే

కేసీఆర్ అభివృద్ధి చేస్తానని చెప్పి దేవుడిని మోసం చేశాడు

రూ.76కోట్లతో రాజన్న ఆలయ అభివృద్ధికి భూమి పూజ

10 నెలల్లో 50వేల ఉద్యోగాలు

వేములవాడ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2 లో..



వేములవాడ, ప్రభాతవార్త: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి నా బాధ్యతని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా పాలనలో భాగంగా బుధవారం వేములవాడకు చేరుకున్న రేవంత్ రెడ్డి రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 11గంటలకు హెలిప్యాడ్ ద్వారా వేములవాడకు ముక్యమంత్రి చేరుకున్నారు. హెలిప్యాడ్ నుంచి ప్రత్యేక కాన్వాయ్‌లో రాజన్న ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలోకి చేరుకున్న ముఖ్యమంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

## కేసీఆర్ అసెంబ్లీకి రా లెక్క
# తేల్చుకుందాం

16 లో..

కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కేసీఆర్ లక్ష కోట్లు మింగి ఫామ్ హౌస్‌లో పడుకున్నాడు

రంగ నాయక సాగర్ లెక్క తీస్తా... హరీష్, కేటీఆర్ సంగతి తేలుస్తా

నాపై కేసీఆర్ కుట్రలన్ని చూస్తున్నా... అన్నింటికి ఒకే మందు పెడతా

కేసీఆర్‌పై నిప్పులు చెరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వేములవాడ, ప్రభాతవార్త: కేసీఆర్ అసెంబ్లీకి రా లెక్క తేల్చుకుందామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. బుధవారం వేములవాడ చేరుకున్న ముఖ్యమంత్రి రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.



# వసూల్ రాజాలు

## ప్రైవేట్ వ్యక్తులే కీలక పాత్ర / ఎక్సైజ్ శాఖ అధికారుల బాగోతం



కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: అమాయకులం, ప్రభుత్వ జీతంతో మాత్రమే బతుకుతున్నాం.. అనే డైలాగ్స్ ఆ శాఖ అధికారుల నుండి వినిపిస్తాయి. ఆ మాటలు మాత్రం శుద్ధ అబద్ధం అని, క్షేత్ర స్థాయికి వెళ్తే తెలుస్తుంది. నమ్మలేని నిజాలు, అక్రమాలు, ముడుపుల బాగోతం,మామూళ్ల మత్తు బయటకు వస్తాయి. ఇదంతా అధికారుల కనుసన్నలలో జరుగుతుంది.. అయినప్పటికీ వారికి ఏమి సంబంధం లేదు అంటూ పొంతనలేని సమాధానాలు ఆ శాఖ అధికారుల నోట నుంచి వస్తుంటాయి. కానీ వారికి అనధికారికంగా వసూల్ రాజాలు ఉన్నారు. మద్యం దుకాణాలు, బెల్ట్ షాపులు,బార్ల వద్ద నుంచి ముడుపులు వసూలు చేస్తూ కరీంనగర్ మద్యనిషేధ, అబ్కారీ శాఖ అధికారులకు ముట్టజెప్తుంటారు.ప్రైవేట్ సైన్యం ఏర్పాటు చేసుకొని, వసూళ్లకు అధికారులు,వారిని పంపుతుంటారు. ఎవరికి ఏక్కడ అనుమానం రావద్దు అనే ఉద్దేశ్యంతో ఎంతో చాకచక్యంగా వ్యవహరించినప్పటికీ ఎక్కడో ఒక చోట దొరకాల్సిందే.

2 లో..



8లో...

## బల్మూరి ఈజ్ బ్యాక్..
# అంతా కాంగ్రెస్సే

### అంతరంగంలో ఎవరు..? ప్రణవా..? వెంకటా..?

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత హుజురాబాద్ నియోజకవర్గం 2021 ఆక్టోబర్ ఉప ఎన్నిక దేశ ప్రజలతో పాటు, రాష్ట్ర ప్రజలకు అనేక సంకేతాలను ఇచ్చింది. ఆనాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘం నాయకుడు బల్మూరి వెంకట్‌ను, అప్పటి అధికార బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెల్లు శ్రీనివాస్ యాదవ్, బిజెపి పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్‌పై, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటి పడడంతో రాష్ట్ర ప్రజానికంతో పాటు దేశ ప్రజానికానికి వెంకట్ పరిచయమైపోయాడు.

# రాజన్న ఆలయ అభివృద్ధి బాధ్యత నాదే





**మొదటి పేజీ తరువాయి...**

మంత్రులతో కలిసి ధర్మగుండం వద్ద 137 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఆలయంలోకి చేరుకున్న ముఖ్యమంత్రి, మంత్రులకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కల్యాణ మండపంలో ముఖ్యమంత్రి, మంంత్రులకు అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దర్శనం అనంతరం ముఖ్యమంత్రి బహిరంగ సభకు వెళ్లారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పిసిసి చీఫ్‌గా పాదయాత్ర సమయంలో వేములవాడకు వచ్చానని గుర్తు చేశారు. అప్పుడు రాజన్నకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి పనులు ప్రారంభించానని అన్నారు. మిడ్ మానేరు ముంపు బాధితుల సమస్య పరిష్కారానికి 250 కోట్లతో 4696 మందికి ఇందిరమ్మ ఇండ్లను కట్టిస్తానని అన్నారు. కలికోట, సూరమ్మ ప్రాజెక్ట్ పెండింగ్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని తెలిపారు. సిరిసిల్ల ప్యాకేజీ 9 పనులు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తారని, కొద్ది రోజుల్లోనే పెండింగ్ ప్రాజెక్టలను పూర్తి చేస్తామన్నారు. కరీంనగర్ జిల్లా ఉద్యమాలకు కేరాఫ్‌గా ఉంటుందని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన పివి నరసింహా రావు అందించిన జిల్లా కరీంనగర్ అని కొనియాడారు. సిరిసిల్ల, జగిత్యాల రైతాంగం పోరాటాలు ఎవరూ మరువలేదని అన్నారు. 2004లో సోనియా గాంధీ కరీంనగర్ నుచి తెలంగాణ ఇస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. పొన్నం ప్రభాకర్, జయపాల్ రెడ్డి లాంటి ఎంపీలు విరోచితంగా పోరాడితేనే తెలంగాణ వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ మాట ఇస్తే తప్పదని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఇచ్చిందన్నారు. కరీంనగర్ ఎంపీగా రెండుసార్లు గెలిచిన బండి సంజయ్ జిల్లాకు ఏం చేశారో చెప్పాలని అన్నారు. గుడిమెట్లపై నుంచి రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తానన్న కెసిఆర్ మాట తప్పాడని, ప్రతిపక్షంలో రాజన్నకు ఇచ్చిన మాటను నెరవేర్చుకున్నానని సిఎం రేవంత్ రేఎడ్డి తెలిపారు. గత ఎమ్మెల్యేను కలవాలంటే జర్మనీ పోయే పరిస్థితి ఉండేదని, ఈ ఎమ్మెల్యే ఎప్పుడూ వేములవాడ వీధులలో దెయ్యంలా తిరుగుతున్నాడని మాట్లాడారు. సిరిసిల్ల ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయకుండా నూలు డిపో, వైద్య కళాశాల ఏర్పాటు చేశామన్నారు. గల్ఫ్ సమస్యలు ఉండకుండా బోర్డును ఏర్పాటు చేసి ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు 5లక్షల పరిహారం అందజేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో 11వేల కోట్ల రుణ మాఫీ చేస్తే మా ప్రభుత్వం 25 రోజుల్లో 18వేల కోట్ల రుణ మాఫీ చేశామని అన్నారు. రుణ మాఫీపై దమ్ముంటే కెసిఆర్ చర్చకు రావాలని అన్నారు. 10 నెలల పాలనలో 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అన్నారు. 3700 కోట్లతో ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని అన్నారు. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతోపాటు 66 లక్షల ఎకరాల్లో కోటి 53లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండించారని గొప్పగా చెప్పారు.

**హరీష్ రావు సంగతి తేలుస్తా...** రంగనాయక సాగర్ దగ్గర హరీష్ రావు ఫామ్ హౌస్ ఎక్కడి నుంచి వచ్చిందో పూర్తి లెక్కలు తీస్తున్నామని అన్నారు. రంగ నాయక సాగర్, కొండ పోచమ్మ సాగర్‌పై నిజనిర్ధారణ కమిటీ వేస్తామన్నారు. హరీష్ రావు దోపిడీ ఎంత చేశారు మొత్తం లెక్కలు ఉన్నాయని, త్వరలోనే బయట పెడుతానని అన్నారు. బావ కెటిఆర్ కళ్లల్లో సంతోషం చూసేందుకు మా ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని మండిపడ్డారు. త్వరలోనే హరీష్ రావు, కెటిఆర్ సంగతి తెలుస్తానని అన్నారు.

**భూసేకరణ చేస్తేనే పరిశ్రమలు వస్తాయి...** భూసేకరణ చేస్తేనే పరిశ్రమలు వస్తాయని, లేకుంటే పరిశ్రమలు ఎలా వస్తాయన్నారు. పరిశ్రమలలో భూములు కోల్పోతున్న రైతులకు మూడు రేట్లు ధరలు పెంచి రైతులను ఆదుకుంటామని అన్నారు. అభివృద్ధి జరగాలంటే భూసేకరణ చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. కొడంగల్ అభివృద్ధి కోసం ప్రాజెక్ట పెడితే అందులో పుల్లలు పెడుతున్నారని మాట్లాడారు. పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తుంటే అధికారులపై దాడి చేస్తే కేసులు పెట్టొద్దా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం భూసేకరణ చేయలేదా అని ప్రశ్నించారు. తన నియోజక వర్గంలో టిఆర్ఎస్ నేతలు ఎందుకు కక్ష కడుతున్నారో తెలియదన్నారు. కుట్రలు చేస్తున్న కెటిఆర్‌పై చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, డిసిసి అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.





# రాజన్నను దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**మొదటి పేజీ తరువాయి...**

**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు దర్శించుకున్నారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా బుధవారం ఉదయం 11.03 నిమిషాలకు వేములవాడ రాజన్న గుడి చెరువులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు సిఎం చేరుకున్నారు. వేములవాడకు చేరుకున్న ముఖ్యమంత్రికి, మంత్రులకు స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఇతర అధికారులు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. హెలిప్యాడ్ నుంచి ప్రత్యేక కాన్వాయ్‌లో ఆలయంలోని ఎన్టీఆర్ అతిథి గృహానికి ముఖ్యమంత్రి చేరుకున్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి కార్యాలయం ముందు 11.09 నిమిషాలకు పోలీసులచే గౌరవ వందనం స్వీకరించారు. రాజన్న ఆలయంలో 127 కోట్లతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు సిఎం, మంత్రులు భూమి పూజ చేశారు. ఆలయంలోకి చేరుకున్న ముఖ్యమంత్రి, మంత్రులకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారికి ముఖ్యమంత్రి కోడె మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం కల్యాణ మండపంలో ముఖ్యమంత్రి, మంత్రులకు వేదోక్త ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.





# వసూల్ రాజాలు

**మొదటి పేజీ తరువాయి...**

ప్రాంతాల్లో ఉ న్నమద్యం దుకాణాలు, బెల్ట్ షాపులు, బార్లకు నెలనెల మామూళ్ల రేటు నిర్ణయించి మరి వసూల్ రాజాలను అధికారులు పంపిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం... వసూలు రాజాలు అధికారుల ప్రైవేట్ సైన్యంగా వెలుగొందుతున్నారు. ఎందుకంటే వసూలు రాజల "కీ" ఎక్సైజ్ అధికారులు చేతిలో ఉంది మరి..అందుకేనేమో అధికారులు చెప్పినట్లు వసూలు చేసి, చెప్పిన చోట మామూళ్ళు చెరవేస్తున్నట్లు తెలుస్తోంది....ఎక్సైజ్ అధికారుల ముడుపుల బాగోతం బయటకు రావాలంటే పూర్తి స్థాయిలో విచారణ జరపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. వాహనాల డ్రైవర్లే వసూల్ రాజాలు: గత ప్రభుత్వం ఎక్సైజ్ శాఖకు ప్రభుత్వ వాహనాలు కేటాయించలేదు...దీంతో ప్రైవేట్ వాహనాలు పెట్టుకొని కార్యకలాపాలు నడిపిస్తున్నారు... ఆ ప్రైవేట్ వాహనాల డ్రైవర్లే వాటి యజమానులు అని సమాచారం.. వారిలో కొంతమంది వారి బినామీ పేర్లతో కూడా వాహనాలు కొనుగోలు చేసి ఎక్సైజ్ శాఖకు అద్దెకు ఇచ్చారు...ఆ వాహనాలకు ప్రతినెల ఎంత అద్దెను కేటాయిస్తున్నారో తెలపకుండా, వాటి వివరాలు అధికారులు గోప్యంగా ఉంచడం వెనుకే అసలు విషయం అర్థం చేసుకోవచ్చు...ఇదంతా ఒక ఎత్తు అయితే, అసలు నిజం మరొకటి బయట పడింది..ఎక్సైజ్ ఉద్యోగుల ప్రైవేట్ సైన్యం(వసూల్ రాజాలు)ఆ వాహనాలు నడిపే వ్యక్తులే అని సమాచారం..అధికారులు మీద ఎవరికి అనుమానం రాదు, దొరికితే వారు మాకేమీ సంబంధం లేదు అని సులువుగా తప్పించుకోవచ్చు అనే ఉపాయం చేసే ఈ తతంగం అంతా తెర వెనుక ఉండి నడిపిస్తూ ముడుపులు తీసుకుంటున్నట్లు స్పష్టం అవుతోంది....బెల్ట్, బార్లు, మద్యం దుకాణాలు నుండి మామూళ్ళు వసూలు చేసి ఇవ్వడమే ఈ వసూలు రాజాల ప్రధాన కర్తవ్యం... అసలు ఇంతలా ఎక్సైజ్ ఉద్యోగులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నపటికి ఉన్నతాధికారులు మాత్రం విచారణ జరిపించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుంది....ఈ విషయంపై జిల్లా ఎక్సైజ్ అధికారిని వివరణ కోరితే, అటువంటిది ఏమీలేదని సమాధానం దాటవేశారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సారంగాపూర్ ప్రభాతవార్త:
సారంగాపూర్ మండలం లో ఆయా గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం కలెక్టర్ బి సత్యప్రసాద్. ఆకస్మికంగా తనిఖీ చేశారు మండల కేంద్ర తో పాటు కొనాపూరు, లక్ష్మీదేవిపల్లి రేచపల్లి ,గణేష్ పల్లి, గ్రామంలో ఫ్యాక్స్ , ఐకెపి, డిసిఎంఎస్ సెంటర్ల వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి సెంటర్ వారిగా సెంటర్లలో ట్యాబ్ డాటా ఎంట్రీ చేస్తున్న వివరాలు అడిగి తెలుసుకున్నారు.రైతుల కొనుగోలు ప్రక్రియని ట్యాబ్ డేటా ఎంట్రీ పూర్తి స్థాయిలో నమోదు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డిఓ మధు సూదన్, డీఎస్ఓ జితేందర్ రెడ్డి , తహసిల్దార్ జమీర్, ఎంపిడిఓ



గంగాధర్, సివిల్స్ సప్లై ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇండ్లలోకి వరద నీరు రాకుండా చూడాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

ప్రభాతవార్త ఎలిగేడు
ఎలిగేడు మండలం నారాయణ పల్లి గ్రామంలో వర్షాకాలంలో వరద నీరు ఇండ్లలోకి వచ్చి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని నిధులు మంజూరు చేసి వరద నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని బుధవారం ఎలిగేడు మాజీ ఉపసర్పంచి గుడుగుల మహేందర్ జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు వరదల వల్ల ఇండ్లలోకి నీళ్లు వచ్చి నిత్యవసర సరుకులు తడిసి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అధికారులు వర్షాకాలంలో నీరు వచ్చినప్పుడు వచ్చి హడావుడి చేయడం తప్ప ఎలాంటి ప్రతిపాదనలు చేయకుండా వెళ్లిపోతున్నారని ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నిధులు మంజూరు చేయించి గ్రామం లోకి వరద నీరు రాకుండా చూడాలని కోరారు

## బిఆర్ఎస్ నేత రమణయ్య గుండెపోటుతో మృతి

### అంత్యక్రియలో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన రాపాక రమణయ్య (52) అనే బి ఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుండెపోటుతో మృతి చెందినట్లు గ్రామస్తులు బుధవారం తెలిపారు. జిల్లా అధ్యక్షులు, మాజీ సుడా చైర్మన్ జి వి రామకృష్ణారావు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. బిఆర్ఎస్ నేత రమణయ్య మృతదేహంపై జివిఆర్, పార్టీ నేతలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. మృతుడు రమణయ్య బి ఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం పనిచేసేవాడని, పార్టీ మంచి నాయకున్ని కోల్పోయిందని జివిఆర్ అన్నారు. అనంతరం రమణయ్య అంత్యక్రియలో బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. మృతుడి రమణయ్య కు భార్య వసంత, ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు శేఖర్ గౌడ్, ఎల్ల సుగుణాకర్, ఊటూర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎల్ల సతీష్, పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూపసురేందర్, డైరెక్టర్ ఎర్ర మల్లయ్య, పాదం రాజు, భాస్కర్, పురం అనిల్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మల్కాపూర్ శివారులో హరిత హోటల్ నిర్మించండి

### - ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య

గోదావరిఖని, ప్రభాతవార్త.
రామగుండం అభివృద్ధి కోసం మల్కాపూర్ శివారు సర్వే నెంబర్ 164లో గల రెండు ఎకరాల ప్రభుత్వ భూమిలో హరిత హోటల్ను నిర్మించాలని, తద్వారా ప్రభుత్వ భూమిని కూడా పరిరక్షించినట్లవుతుందని ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య అన్నారు. బుధవారం మల్కాపూర్ శివారు సర్వే నెంబర్ 164లోని రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని ఎఐవైఎఫ్ నగర సమితి ఆధ్వర్యంలో స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం మండలంలో అనేక ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు దీనిపై దృష్టి సారించి, రామగుండం మండలంలోని ప్రభుత్వ భూములను గుర్తించి, వాటికి హద్దులు ఏర్పాటు చేయడంతోపాటు కాంపౌండ్ వాల్, లేక ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాజీవ్ రహదారికి ఆనుకొని ఉన్న ఈ రెండు ఎకరాల ప్రభుత్వ భూమి రెవెన్యూ అధికారుల అలసత్వం మూలంగా అన్యాక్రాంతమయ్యే అవకాశాలున్నందున వెంటనే ఈ భూమిని చదును చేయడంతోపాటు ఇక్కడ హరిత హోటల్ నిర్మాణం చేయడం వల్ల రామగుండం అభివృద్ధికి ఉపయోగపడుతుందని అభిప్రాయ పడ్డారు. రామగుండం మండలంలో అనేక ప్రభుత్వ, అసైన్డ్ భూములు ఎలాంటి హద్దులు లేవని, దీనిపై రామగుండం ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని కోరారు. నాయకులు సాగుల శివ, ఆసాల నవీన్, నాయకులు రానవేణి సుధీర్ కుమార్, వినయ్ కుమార్ తదితరులున్నారు.



## సిపిఎం జిల్లా మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.




ఈ నెల 23, 24న ఎన్టీపీసీ అన్నపూర్ణకాలనీలో నిర్వహించనున్న సిపిఎం పెద్దపల్లి జిల్లా 3వ మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్ను సిపిఎం రామగుండం శాఖ ఆధ్వర్యంలో రామగుండంలోని మజీద్ కార్నర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు నాయకులు ఎన్.బిక్షపతి, గీట్ల లక్ష్మారెడ్డి, రామగుండం శాఖ కార్యదర్శి తుంగపిండి మల్లేష్ ఆవిష్కరించారు. 23న ఎన్టీపీసీ గేట్ నెంబర్ 2 నుంచి అన్నపూర్ణ కాలనీ మీదుగా మేడిపల్లి సెంటర్ వరకు బారీ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని, అనంతరం బహిరంగ సభ చేపట్టడం జరుగుతుందని, సిపిఎం పార్టీ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మగ్గిడి ఎల్లయ్య, మార్త పోశం, మామిడి సతీష్, వెంకటేష్, రాములు, కృష్ణ తదితరులున్నారు.

## 11 మంది మహిళా ఉద్యోగులకు కౌన్సెలింగ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఏరియా స్టోర్స్, వర్క్‌షాపులలో, వివిధ విభాగాలలో పని చేస్తున్న మహిళా బదిలీ వర్కర్స్, జనరల్ మజ్దూర్‌లకు సర్ఫేస్‌లో ఉన్న 16 డిసిగ్నేషన్‌లలో ఉద్యోగాల గురించి వివరిస్తూ కమిటీ కన్వీనర్, ఎస్ఓటుజిఎం ఎం.రాముడు ఆధ్వర్యంలో బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. కౌన్సెలింగ్‌కు హాజరైన మొత్తం 11 మంది మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లకు కమిటీ సభ్యులు 16 డిసిగ్నేషన్‌ల పని విధానం గురించి వివరించారు. ఎంచుకున్న ఉద్యోగాలకు అనుగుణంగా తగిన శిక్షణ అందించిన తర్వాత సంబంధిత ఉద్యోగాలకు పంపడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డిజిఎం ఐఈ మురళీకృష్ణ, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్ తదితరులున్నారు.

## అనవసరంగా యాంటిబయాటిక్స్ వాడొద్దు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.
అనవసరంగా యాంటిబయాటిక్స్ వాడొద్దని మెడికల్ ఆఫీసర్లు సూచించారు. ప్రపంచ యాంటి మైక్రోబియల్ రెసిస్టెన్స్ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ఆయుష్మాన్ భారత్ మందిరాల్లో, యాంటి మైక్రోబియల్ రెసిస్టెన్స్ కార్యక్రమంపై అవగాహనలో భాగంగా ప్రజలచే బుధవారం ప్రతిజ్ఞ చేయించారు. దేవునిపల్లి జాతరలో నిర్వహించనున్న చికిత్స కేంద్రాన్ని అనంతరం ప్రోగ్రాం ఆఫీసర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రాజమౌళి, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ బి.కిరణ్ కుమార్ తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## రేషన్ బియ్యం పట్టివేత

తంగళ్ళపల్లి,నవంబర్ 20,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామంలో ఆటోలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని బుధవారం పోలీసులు పట్టుకున్నారు. ఉదయం పూట ఆటోలో ఓ వ్యక్తి సుమారు పది క్వింటాల రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పోలీసులు అక్రమంగా తరలుతున్న రేషన్ బియ్యాన్ని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు.

## గడువు ముగిసిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్న ఏజెన్సీపై కేసు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్లలో గడువు ముగిసిన ఆహార పదార్థాలు(చిప్స్), ఇతర పదార్థాలు) విక్రయిస్తున్న ఏజెన్సీ పై కేసు నమోదు చేయడం జరిగిందని ఫుడ్ ఇన్స్పెక్టర్ అనుష తెలిపారు. సిరిసిల్లలో మణికంఠ ఏజెన్సీ లో గడువు తేదీ ముగిసిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్నారని సమాచారం మేరకు ఫుడ్ ఇన్స్పెక్టర్ అనుష తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఏజెన్సీలో గడువు ముగిసిన 6100 విలువైన ఆహార పదార్థాలు సీజ్ చేయడం జరిగింది అన్నారు.

## ఆటోను ఢీకొట్టిన టాటా ఏసీ

రామగిరి ప్రభాతవార్త:



సెంటినరీ కాలనీ నుండి ప్రయాణికులను తీసుకువెళుతున్న ఆటోను టాటా ఏసీ ఢీ కొట్టిన ఘటన రామగిరి మండలం బేగంపేట ఎక్స్ రోడ్ రుచి బేకరీ ఎదురుగా సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే రత్నాపూర్ గ్రామానికి చెందిన కండె సంజీవ్ (35) సెంటినరీ కాలనీ మార్కెట్ నుండి బేగంపేట ఎక్స్ రోడ్ వద్దకు ఇద్దరు వ్యక్తులను తన ఆటోలో ఎక్కించుకొని వెళ్తుండగా సాయంత్రం 5 గంటల ప్రాంతంలో బెంగళూరు రుచి బేకరీ ఎదురుగా వెనకాలే వస్తున్న టాటా ఏసీ ఆటోను కుడివైపున ఢీ కొట్టి ఆగకుండా వెళ్ళిపోయింది.దీంతో ఆటో అదుపుతప్పి ముందు వెళ్తున్న పల్సర్ బైక్ ను ఢీ కొట్టి అక్కడే పల్టీ కొట్టి బోర్లపడగా ఆటోలో ఉన్న ఇద్దరి వ్యక్తులకు చిన్నపాటి గాయాలు కాగా,ఆటో డ్రైవర్ సంజీవ్ కు తీవ్ర గాయాలయ్యాయి.పల్సర్ బైక్ మీద ఉన్నటువంటి తండ్రి కూతురు(చిన్న పాప) కింద పడిపోగా వారికి స్వల్ప గాయాలు అయ్యాయి. వెంటనే సంఘటన స్థలానికి రామగిరి పోలీస్ సిబ్బంది చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

### - యజమాని, డ్రైవర్లపై కేసు నమోదు

వీణవంక, ప్రభాత వార్త:
వీణవంక మండలం కోర్కల్ గ్రామానికి చెందిన ఎలుకపల్లి రాజయ్య తన ట్రాక్టర్ లో అనుమతి లేకుండా డ్రైవర్ ఎలుకపల్లి సాయి గణేష్ ఇసుకను తరలిస్తుండగా అటు వైపు వెళ్ళిన పోలీసులకు రెడ్డిపల్లి గ్రామం వద్ద తారసపడగా పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి పై ఇద్దరి పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి బుధవారం తెలిపారు.

## సీఎం సభకు వెళ్లి వస్తుండగా ఆటో బోల్తా

### 11 మంది మహిళలకు గాయాలు

కోనరావుపేట,ప్రభాతవార్త:
వేములవాడ లో బుధవారం నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి సభకు వెళ్లి వస్తున్న ఆటో బోల్తాపడడంతో 11 మందికి గాయాలయ్యాయి. కోనరావుపేట మండలం ఎగ్లాస్ పూర్ చెందిన ఆటోలో మహిళలు సీఎం రేవంత్ రెడ్డి సభకు వెళ్లి వస్తుండగా బైపాస్ రోడ్ వాహనం ఢీ కొట్టగా ఆటో బోల్తా పడింది.ఆటో లో ఉన్న 11 మంది మహిళలు గాయపడ్డారు.గాయపడిన వారిలో ఎగ్లాస్ పూర్ కు చెందిన పిల్లి మమత, తాళ్లపెల్లి భూదవ్వ, అంగన్వాడీ టీచర్ హసీనా, సీఏ కవిత,వేములవాడ లాస్య, లత. చెప్యాల లాస్య, కనకలక్ష్మి, చక్రాల పావని, గుంటి లక్ష్మిమ, తాడూరి లత ఉన్నారు.వీరిని చికిత్స కోసం వేములవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శించారు.

# టాస్కా పోరాట ఫలితంగా వృద్ధుల సంరక్షణ పాలసీ

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం వృద్ధుల సంరక్షణ పాలసీని రూపొందించడానికి నిర్ణయించినట్లు టాస్కా రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ అన్నారు. బుధవారం కోరుట్ల డివిజన్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో కేంద్ర వృద్ధుల సంరక్షణ పాలసీ, సంక్షేమ చట్టానికి సవరణలు అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల డివిజన్ అసోసియేషన్ రూపొందించిన సీనియర్ సిటిజన్ల చట్టం పుస్తకాలను ఆవిష్కరించారు. ఆరుగురు వృద్ధుల కేసుల్లో కొడుకులకు, కోడళ్లకు కౌన్సిలింగ్ చేసి పరిష్కరించారు. అనంతరం హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ తమ టాస్కా రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు ఆధ్వర్యంలో 33జిల్లాల టాస్కా సంఘాల సభ్యులు తల్లిదండ్రులు, వృద్ధుల సంరక్షణ, సంక్షేమ చట్టానికి కేంద్ర సవరణలు చేయాలని ప్రధాన మంత్రికి లక్షలాది పోస్టు కార్డులు పంపి ఉద్యమ కార్యాచరణ చేపట్టామన్నారు. ఫలితంగా ఈ నెల 16న కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ కార్యదర్శి అమిత్ యాదవ్ వృద్ధుల సంరక్షణ పాలసీని రూపొందించడానికి కేంద్ర నిర్ణయం తీసుకుందని, అలాగే వృద్ధుల సంరక్షణ చట్టానికి సవరణలు చేస్తామని వెల్లడించారన్నారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీఓలు మధుసూదన్, జీవాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌లు వృద్ధుల నిరాధరణ కేసులను సత్వరం పరిష్కరిస్తూ రాష్ట్రంలోనే నెంబర్ 1గా నిలిచారని వివరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు సైపొద్దీన్, లక్ష్మీనారాయణ, రాజేశ్వర్, గంగారాం, డివిజన్, మండల, గ్రామ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కోరుట్ల వార్త

### జనగణనకు విధిగా సహకరించాలి

కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ కులాల జనగణనకు ప్రజలు సహకరించాలని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పట్టణంలోని కృష్ణారావు స్వగృహంలో జువ్వాడి భవన్‌లో జనాభ గణన కోసం వచ్చిన ఉద్యోగులకు కృష్ణారావు కుటుంబ వివరాలను అందజేశారు. రాజకీయ ఉద్యోగాలలో బీసీలకు జనాభా దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు అమలు చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్న జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కోరుట్ల విద్యార్థులకు బంగారు పతకాలు

కోరుట్ల, ప్రభాతవార్త



మెట్‌పల్లి పట్టణంలోని మినీ స్టేడియంలో జిల్లా అథ్లెటిక్స్ పోటీలు బుధవారం నిర్వహించారు. ఈ పోటీల్లో కోరుట్లకు చెందిన అండర్ -11లో గౌంటి నిహాంత్ 6వందల మీటర్ల పరుపుపందెంలో మొదటి స్థానం నిలిచి గోల్డ్ మెడల్, అండర్ -10లో గౌటి దీక్ష వంద మీటర్ల పరుగుపందెంలో మొదటి స్థానం సాధించి గోల్డ్‌మెడల్, అండర్-10లో గౌటి శృతి మూడు వందల మీటర్ల పరుగుపందెంలో మొదటి స్థానం సాధించి గోల్డ్‌మెడల్, అండర్-8లో గౌటి నితిక్ 3వందల మీటర్లు, 50మీటర్ల రెండవ స్థానం సాధించి సిల్వర్‌మెడల్ సాధించారు. ఈ విద్యార్థులు పట్టణంలోని ఎల్ఎఫ్ఎస్, ఎస్ఎఫ్ఎస్ స్కూల్‌లో చదువుతుండగా, ఈ విద్యార్థులను పాఠశాల నిర్వాహకులతో పాటూ కుటుంబ సభ్యులు అభినందించారు

### జిల్లా స్థాయి భగవద్గీత పఠన పోటీలు

కోరుట్ల, ప్రభాతవార్త

గీతా జయంతిని పురస్కరింపకొని తిరుపతి తిరుమల దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ జగిత్యాల జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించే భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు ఈ సంవత్సరం శ్రీమద్ భగవద్గీత ఆత్మ సమయమ యోగము ఆరవ అధ్యాయంపై, 18అధ్యాయాలు పూర్తిగా వచ్చిన వారికి కూడా పోటీలు అధ్యాయంపై పోటీలు నిర్వహించబడును. 6,7వ తరగతి మొదటి గ్రూప్ గానూ ఎనిమిది, తొమ్మిది తరగతి రెండవ గ్రూపుగా విభజించి ఆరవ అధ్యాయము, ఆత్మ సమయము యోగంపై పోటీలు నవంబర్ 29వ 2024 జడ్పీ బాలికల హైస్కూల్, ఎమ్మెల్యే కార్యాలయం కోరుట్ల వద్ద నిర్వహించబడుతుందన్నారు.

### ఈ నెల 26 నుంచి ఆత్మగౌరవ సభలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

భారత రాజ్యాంగం ఆమోదం పొందిన రోజును పురస్కరించుకొని ఈ నెల 26 నుంచి డిసెంబర్ 6 వరకు పది రోజుల పాటు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం నియోజక వర్గ కమిటీ, రామగుండం కార్పొరేషన్ కమిటీ, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆత్మగౌరవ సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నాయి. ఈ సభలను రామగుండం నియోజక వర్గ పరిధిలోని అన్ని మండలాలు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్లలోని ప్రజలు విజయవంతం చేయాలని సీనియర్ జర్నలిస్ట్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు పిలుపునిచ్చారు.

### మోడల్ స్కూల్లో ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గొల్లపల్లి మోడల్ స్కూల్లో ఖాళీ ఉన్న పిజిటి ఇంగ్లీష్ మాధ్యమం బోధించడానికి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుంకరి రవి కోరారు.ఎంఏ ఇంగ్లీష్,బిఈడి పూర్తి చేసిన వారు అర్హులని అర్హత కలిగిన వారు వారి యొక్క రెస్యూమ్ అన్ని సర్టిఫికేట్ల జిరాక్స్ ప్రతులతో 23 నవంబర్ శనివారం రోజున మోడల్ స్కూల్‌లో జరిగే డెమో,ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఈ సందర్భంగా కోరారు.

### 26న దేశ వ్యాప్త నిరసనలను జయప్రదం చేయండి

- ట్రేడ్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ నెల 26న దేశ వ్యాప్త నిరసనను అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ట్రేడ్ యూనియన్ జెఏసి నాయకులు కడారి సునీల్, వేల్పుల కుమారస్వామి, తోకల రమేష్, ఐ.కృష్ణ, కె.విశ్వనాథ్, గుమ్మడి వెంకన్నలు మాట్లాడారు. కార్మిక సమస్యలు పరిష్కరించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, మోడీ ఫాసిస్ట్ విధానాలను నిరసిస్తూ 26న దేశ వ్యాప్త నిరసన చేపడుతున్నట్లు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. నాయకులు రవి, ఎన్.నర్సయ్య, ఆడేపు శంకర్, ఈ.నరేష్, బి.అశోక్, గూడూరి వైకుంఠం, రాజమొగిలి, గొల్లపల్లి చంద్రయ్య తదితరులున్నారు.

### లక్ష్య సాధనకు సమష్టిగా కృషి

- సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



వార్షిక లక్ష్యాలు సాధించేందుకు మరో ఐదు నెలలు మాత్రమే మిగిలి ఉన్నందున ఉద్యోగులు సమష్టిగా పని చేసి ఓసిపి 3కి కేటాయించిన లక్ష్య సాధనకు కృషి చేయాలని సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య పిలుపునిచ్చారు. ఆర్జీ 2 జిఎంగా బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటి సారి ఓసిపి 3 కృషి భవన్ వద్ద మొదటి బదిలీ ఉద్యోగులతో ఓసిపి 3 ఉత్పత్తిపై బుధవారం జిఎం మాట్లాడారు. ముందుగా దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ యంత్రాల వద్ద పని చేసేటప్పుడు సూచించి రక్షణ విధానాలను అవలంబిస్తూ, రక్షణతో పని చేయాలని సూచించారు. అనంతరం కృషి భవన్‌లోని మెయింటెనెన్స్, డ్రిల్, డోజర్ సెక్షన్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఎస్ఓటుజిఎం ఎం.రాముడు, ఓసిపి 3 మెనేజర్ భరత్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ తదితరులున్నారు.

### ప్రపంచ వ్యాప్తంగా యూఎంటీ, యూబీఐటీ సంబురాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



ప్రపంచ వ్యాప్తంగా యూఎంటీ, యూబీఐటీ సంస్థ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మొక్కలు నాటడం, పేదవారికి ఆర్థిక, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. యూనిటీ మెటా టోకెన్, క్రిప్టో కరెన్సీ సంస్థ అధినేత బ్రిజ్ మోహన్ సింగ్ ఆదేశాల మేరకు, కటుకం మురళీ ఆధ్వర్యంలో పట్టణంలోని నిరుపేదలకు దుప్పట్లు, భోజనం ప్యాకెట్లు, నీళ్ల బాటిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమండ్ల శివగణేష్, కైరకొండ రాజగంగాధర్, అందె రమేష్, గోనె శ్రీహరి, రవి, ప్రసాద్, విద్యాసాగర్, ప్రభాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆన్‌లైన్ నమోదుపై ఇంజనీరింగ్ విద్యార్థులకు శిక్షణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎన్యూమరేటర్లు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో సేకరించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర ఇన్‌ఛార్జి కమిషనర్ అరుణశ్రీ ఆదేశాలతో మంథని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు బుధవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్వే ఫారంలో భర్తీ చేసిన వివరాలను ఆన్‌లైన్‌లో ఎలా నిక్షిప్తం చేయాలో జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 175 మంది విద్యార్థులకు హైదరాబాద్‌లో శిక్షణ పొంది వచ్చిన రామగుండం నగర పాలక సంస్థ సిస్టమ్ మెనేజర్ సుధాకర్ డెమో ద్వారా కాలమ్ వారీగా వివరించారు. సిస్టమ్ అసిస్టెంట్ శ్రావణ్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, కంప్యూటర్ ఆపరేటర్ యుగాంత్ ఈ కార్యక్రమాన్ని సహకరించారు. ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ సమన్వయ అధికారులుగా నగర అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు, సూపరింటెండెంట్ ఆంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ వసుధ, హెల్త్ అసిస్టెంట్ కిరణ్, సీనియర్ అకౌంటెంట్ రవితేజలను నియమించారు. సంబంధిత వెబ్ సైట్ తెరుచుకున్న వెంటనే ఇప్పటి వరకు పూర్తయిన సర్వే ద్వారా సేకరించిన వివరాలను జెఎన్‌టియు విద్యార్థుల సహకారంతో ఆన్‌లైన్ నమోదు చేసే ప్రక్రియ వెంటనే ప్రారంభిస్తామని అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు తెలిపారు.



## రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలలో ప్రతిభ చాటిన ఆల్ఫోర్స్ ఇ. టెక్నో స్కూల్ విద్యార్థులు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



బాస్కెట్ బాల్ క్రీడకు ప్రపంచంలో ప్రత్యేకమైన స్థానమున్నదని ఈ క్రీడ ద్వారా విజయానికి ప్రధానమైనటువంటి సమన్వయాన్ని, కాలవలసినటువంటి ఓపికను నేర్చుకోగలుగుతామని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్‌రెడ్డి స్థానిక కృష్ణనగర్‌లో గల ఆల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభను చాటి కాంస్య పతకాలు గెలుచుకున్న సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్రీడకు చాలా విశిష్టత ఉన్నదని, టీమ్ స్పిరిట్ తెలుసుకోగలుగుతామని చెప్పారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయులచే అత్యుత్తమైన శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహించబడుతున్నటువంటి పోటీలకు ఎంపిక చేసి అన్ని రకాలుగా ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో రంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించినటువంటి ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు పాఠశాల చెందినటువంటి స్వరళి 8వ తరగతి, అన్విత, 8వ తరగతి అండర్ 14 బాలికల విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబడచడమే కాకుండా రాష్ట్ర స్థాయిలో మూడో స్థానాన్ని కైవసం చేసుకొని కాంస్య పతకాలు గెలుచుకున్నారని చెప్పారు. విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విజేతలకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాభినందనలు తెలియజేసి రానున్నటువంటి పోటీలలో అత్యుత్తమ విజయాలు నమోదు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## పది ప్రత్యేక తరగతులను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



ఈనెల 4వ తేది నుండి ప్రారంభమైన పదవ తరగతి సాయంత్రం ప్రత్యేక తరగతులను జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హైస్కూల్‌లో జిల్లా విద్యాధికారి బి. జగన్‌మోహన్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు సమ్మేటివ్ అసెస్మెంట్ 1 ఎస్ఏ ఫలితాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులను కష్టపడి చదవాలని వారన్నారు. డిసెంబర్ నెల ఆఖరి వరకు సిలబస్ పూర్తి చేయాలని వారు కోరారు. విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ అందరూ పాఠశాలకు గైర్హాజరు కాకూడదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, సైన్స్ ఉపాధ్యాయులు ఆనందరావు, విద్యాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌కెఎన్‌ఆర్ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ పిల్లల దినోత్సవం

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :




జగిత్యాల పట్టణంలోని ఎస్‌కెఎన్‌ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో అంతర్జాతీయ పిల్లల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య అరిగెల అశోక్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మత్తు పదార్థాలను ఏ రూపంలోనైనా సేవించరాదని అది చట్టరీత్యా నేరమని తెలిపారు. అలాగే ఇంటర్నెట్ వనరులను దేశాభివృద్ధికి వ్యక్తిగత అభివృద్ధికి వాడాలని అంతే తప్ప చెడు పనులకు వాడరాదాన్ని కోరారు. తదనంతరం విద్యార్థిని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేర్పించారు. ప్రతి విద్యార్థి చక్కటి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని మత్తుపదార్థాల రవాణా ఇంటర్నెట్ వనరులను జాగ్రత్తగా వాడుకోవడం ప్రతిజ్ఞ యొక్క సారాంశం అని తెలిపారు. సోషల్ మీడియాలో ఎక్కువ సమయం వృథా చేయకుండా చక్కగా శ్రద్ధతో చదువుకోవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల గ్రంథాలయ పాలకులు కొక్కుల సురేందర్, ఎన్సీసి అధికారి పొర్తపల్లి రాజు, సాయి మధుకర్, గోవర్ధన్, కందుకూరి శ్రీనివాస్, బోధనేతల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ధర్మపురి, ప్రభాతవార్త :



ధర్మపురి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో తిమ్మాపూర్, రాయపట్నం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ చిలుముల లావణ్య బుధవారం సహకార సంఘం అధ్యక్షుడు సాయిని సత్తయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన వరిధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా వరి కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని సూచించారు. వరి కొనుగోలు విషయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సహకార సంఘం డైరెక్టర్లు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అధ్యక్షున్ని పరామర్శించిన వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ గుండాటి గోపిక

ఎండపల్లి, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని గుల్లకోట గ్రామ అధ్యక్షుడు బీసగోని సత్యంగౌడ్ అనారోగ్యంతో చికిత్స చేసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ ఎఎంసి మార్కెట్ ఛైర్మన్ గుండాటి గోపిక బుధవారం సత్యంను ఆయన ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి ఆయురారోగ్యాలు కాపాడుకోవాలని కోరారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వారి వెంట కాంగ్రెస్ కార్యకర్తలు జిల్లా వైస్ ప్రెసిడెంట్ గుండాటి జితేందర్‌రెడ్డి, గెల్లు శ్రీనివాస్, దేవా మహిపాల్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ధ్యానం తరగతులు ప్రారంభం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు జ్ఞాపకశక్తిని పెంపొందించడమే లక్ష్యంగా ధ్యాన తరగతులు ప్రారంభించారు. ఈ తరగతులు వారం రోజుల పాటు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం రామకృష్ణ మిషన్ సంస్థ ప్రతినిధి మంచాల కృష్ణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఏనుగుల మల్లయ్యలు మాట్లాడుతూ ధ్యానం అనగా మనసు హృదయాల కలయిక అని అష్టాంగ యోగం ఆవశ్యకత గురించి వివరించారు. ప్రతిరోజు విద్యార్థిని విద్యార్థులు ధ్యానం చేయడం వల్ల మానసిక ప్రశాంతత దృఢత్వంతో పాటు జ్ఞాపకశక్తిని పెంపొందించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కర్రె సంతోష్‌కుమార్ కళాశాల అధ్యాపకులు లక్ష్మణ్, తిరుపతి, బాలరాజు, ప్రసాద్, శ్రీనివాస్, రాంప్రసాద్, రమేష్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామికి ముడుపు కట్టిన బిజెపి నాయకులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సనాతన ధర్మాన్ని రక్షించే బిజెపి అభ్యర్థులు గెలిచేలా దీవించాలని కోరుతూ గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట మల్లికార్జున (దొంగమల్లన్న) స్వామికి బిజెపి నాయకులు ముడుపు కట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మపురి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు హాజరయ్యారు. బిజెపి జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యం, మండలాధ్యక్షుడు కట్ట మహేష్‌తో కలిసి కోరిన కోరికలు తీర్చే మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ముడుపు కట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సనాతనధర్మాన్ని రక్షించే వ్యక్తులైన బిజెపి కార్యకర్తలను గెలిపించాలని కోరుతూ మొక్కుకున్నారు. దేశంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపిగా అవతరించిందని అన్నారు. మల్లన్నపేట గ్రామంలోని పలు వార్డులలో ప్రజలను కలిసి కేంద్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు భీమ మహేష్, మండల ప్రధాన కార్యదర్శి కోట తిరుపతి, అసెంబ్లీ కన్వీనర్ కొక్కుల లక్ష్మణ్, ఐటీ సెల్ కన్వీనర్ గాజుల శ్రీధర్, బిజెపి సీనియర్ నాయకులు, దళితమోర్చా, యువ మోర్చా, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మ రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



సనాతన హిందూ ధర్మం నుండి ఇతర మతాల లోనికి మతం మార్చుకున్న వారిని తిరిగి హిందూ మతంలోనికి గర్ వాపసి తీసుకురావడానికి నిర్వహిస్తున్న సనాతన ధర్మ రథయాత్ర కార్యక్రమం ఈనెల 22వ తేది శుక్రవారం రోజున గొల్లపల్లి మండలంలోని దమ్మన్నపేట మీదుగా చిల్వాకోడూర్, తిరుమలాపూర్, గుంజపడుగు, ఇస్రాజ్‌పల్లి, రాపల్లి, శ్రీరాములపల్లి, మీదుగా సాయంత్రం గొల్లపల్లి మండల కేంద్రంలో ముగుస్తుందని జిల్లా గోరక్షక్ ప్రముఖ ఆడెపు నరేష్ తెలిపారు. నరేష్ మాట్లాడుతూ కొంతమంది హిందువుల అమాయకత్వాన్ని అజ్ఞానాన్ని పేదరికాన్ని ఆసరా చేసుకొని వారికి మాయమాటలు చెప్పి మతం మార్పుచుతున్నారన్నారు. హిందూ ధర్మ జాగరణ రథయాత్ర ద్వారా హిందువులందరినీ తిరిగి హిందూ మతంలోకి తీసుకురావడానికి గ్రామగ్రామాన హిందూ రథయాత్ర చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ రథయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ మండల అధ్యక్షులు కుంబార్కర్ అరుణ్, ప్రధాన కార్యదర్శి, ఆవుల వెంకటేష్, విహెచ్‌పి పట్టణ అధ్యక్షులు అంకం సతీష్, బజరంగ్‌దళ్ మండల కన్వీనర్ ఎనగందుల రమేష్, మాటూరి విజయ్, బ్రాహ్మాచారి, అజయ్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూటేషన్ పెన్షన్‌పై హైకోర్టు ఊరట ఉత్తర్వులు

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :

కమ్యూటేషన్ వాల్యు పెన్షన్ రికవరీ పెన్షనర్ల అందరికీ నిలుపుదల చేయాలని బుధవారం హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు. ఈ ఉత్తర్వుల ప్రకారం 11 సంవత్సరాల మూడు నెలలు రిటైర్మెంట్ సర్వీస్ ఉండి సివిపి రికవరీ అవుతున్న వారికి కోర్టు ఉత్తర్వులతో సంబంధం లేకుండా సివిపి నిలుపుదల చేయమని బుధవారం రాష్ట్ర హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిందని, దీని ప్రకారం పెన్షనర్లు ఎవరు కూడా ఈరోజు నుండి కోర్టుకు వెళ్లవలసిన అవసరం లేదని, ఆ సర్వీస్ ఉన్న అందరికీ నేటి ఉత్తర్వులు వర్తిస్తాయని హరి అశోక్‌కుమార్ పెన్షనర్ల సమాచారం కోసం తెలిపారు.

# దళిత నాయకుడిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన దళిత నాయకుడు దుబ్బాక రమేష్,తిమ్మాపూర్ గ్రామం నుండి మోతె వరకు ఉదయం వాకింగ్ చేస్తూ ఉండగా మోతె దగ్గరలో గుర్తు తెలియని నలుగురు కారులో వచ్చి ముఖానికి ముసుకు ధరించి రాడ్లతో విచక్షణ రహితంగా దాడి చేయడం వలన స్పృహ కోల్పోవడంతో స్థానికులు గమనించి ఆసుపత్రికి తరలించడం జరిగింది.బాధితుని కథనం ప్రకారం భూవిషయాలు దాడి కారణమని తెలిపారు. ప్రభుత్వానికి సంబంధించిన వరంపోగు భూములను కొందరు కబ్జా చేసి విక్రయిస్తున్నారని దీనిపై పంచాయతీ కార్యదర్శికి ధరఖాస్తు ఇచ్చిన నాలుగో రోజునే దాడి చేశారని తెలిపారు.ఈ దాడిలో పంచాయతీ సెక్రెటరీతో పాటు మరో ఇద్దరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు హస్తం ఉన్నట్లు



బాధితుడు అనుమానం వ్యక్తం చేశారు.గాయపడిన రమేష్ పట్టణంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ ఉండగా వారిని కలిసి పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డా.భోగ శ్రావణి మాట్లాడుతూ ఇలాంటి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం ఈ దాడికి పాల్పడిన వారిని వెంటనే పోలీసువారు అదుపులోకి తీసుకొని కఠినంగా శిక్షించాలని కోరారు.వెంట నాయకులు తరాల మహేష్,బద్దెల గంగరాజం,గాదాసు రాజేందర్,మెరుగు ఉమేష్ తదితరులు ఉన్నారు.

## కొత్తపేట మార్కండేయ ఆలయానికి ఎమ్మెల్యే విరాళం

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామంలో నూతనంగా నిర్మింపజేసిన శివభక్త మార్కండేయ దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఈ సందర్భంగా 50 వేల 16 రూపాయల విరాళాన్ని దేవాలయానికి అందజేసి స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.అనంతరం ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యే అందించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్‌రెడ్డి,ఎంపిపి చైర్మన్ గుండేటి జితేందర్‌రెడ్డిగోపిక,వైస్ చైర్మన్ గొళ్ల తిరుపతి,డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్,యూత్ అధ్యక్షులు పూదరి రమేష్,గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రాల శ్రవణ్‌రెడ్డి,తాటిపర్తి శోభారాణి,మాజీ ఎంపిటిసిలు తిరుపతి,మంజుల హరీష్‌రెడ్డి,పద్మశాలి సంఘం అధ్యక్షులు పురుషోత్తం కోడి రాజు,దాసరి రవి,మహేందర్‌రెడ్డి,శ్రీనివాస్, సంతోష్, భూమయ్య,రామయ్య,సంతోష్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఆర్‌లో డ్రగ్స్‌పై అవగాహన

తిమ్మాపూర్, ప్రభాతవార్త నవంబర్ 20:

మండల కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ పాఠశాలలో తిమ్మాపూర్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలోఅంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల



విద్యార్థులకు డగ్స్‌పై అవగాహన కల్పించారు. ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల బారిన పడితే జీవితం చిత్తుగా మారుతుందన్నారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల కరస్పాండెంట్లు బర్మయ్య, జితేందర్, ఉపాధ్యాయులు, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## హైమాక్స్ లైటింగ్స్ ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

రామగిరి ప్రభాతవార్త :

మండల ప్రజా పరిషత్ నిధులతో రామగిరి మండలం నాగేపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో ఏర్పర్చిన హైమాక్స్ లైటింగ్స్ ని గురువారం నాగేపల్లి కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు.రానున్న రోజుల్లో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో నాగేపల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తీగల సదయ్య,వేగోలపు శ్రీనివాస్, వేగోలపు రవి, వేగోలపు సంతోష్, నాడెం శ్రీనివాస్,పొన్నం తిరుపతి, చిట్టంపల్లి అనిల్,బాద్రవు శ్రీనివాస్, జెన్న శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

**కరీంనగర్ పట్టణంలో నరేందర్ రెడ్డి విస్తృత పర్యటన**

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:



ఎన్నికల సమయంలో నిరుద్యోగుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు..బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ పట్టణంలో పలువురు పట్టభద్రులను కలిసి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే నిరుద్యోగ యువతకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఉమ్మడి నాలుగు జిల్లాల వ్యాప్తంగా నిరుదోగులకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తానని అన్నారు..స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ద్వారా నిరుద్యోగుల్లో నైపుణ్యాలను పెంపొందించి వారు సులువుగా ప్రయివేట్, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే విధంగా అందులో శిక్షణ ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు... పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను విడుదలకు కృషి చేస్తానని అన్నారు...ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ డీఏలను ప్రభుత్వంతో మాట్లాడి విడుదల చేయిస్తానని వెల్లడించారు... ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలుకు కృషి చేస్తానన్నారు... ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్, ప్రతి ఏడాది ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చేలా కృషి చేస్తానని అన్నారు... గతంలో ఎమ్మెల్సీ పదవిని రాజకీయాల కోసమే వాడుకున్నారని అన్నారు.. ఎమెల్సీగా ఆశీర్వదిస్తే సేవకుడిగా పని చేస్తూ అందరికి అందుబాటులో ఉంటానని వెల్లడించారు... మోడల్ స్కూల్ టీచర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.. పోటీ పరీక్షలకు సిద్ధపడే అభ్యర్థులు గ్రంథాలయాలకు వెళ్ళి అందరూ చదువుకోలేరు కాబట్టి వారి సౌకర్యార్థం ప్రత్యేక యాప్ ను రూపొందిస్తున్నామని వెల్లడించారు.. ఈ యాప్ లో దేశంలోని అన్ని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే స్టడీ మెటీరియల్స్ అందుబాటులో ఉంటుందని తెలిపారు..

## నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాయాలను భద్రతతో సాధించాలి

రామగిరి ప్రభాతవార్త:

నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని సింగరేణి సంస్థ ప్రాజెక్ట్స్, ప్లానింగ్ అండ్ పర్సనల్ డైరెక్టర్ జి.వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని వారు సందర్శించారు. ముందుగా వారు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు తో పాటు సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో లాంగ్ వాల్, బోల్టర్ మైనింగ్ పనితీరుపై చర్చించారు. అనంతరం గని లోపలికి వెళ్ళి లాంగ్ వాల్ ప్యానల్ పనులను పరిశీలించి, భద్రతాపరంగా తీసుకోవాల్సిన చర్యలపై పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనుక్షణం, భద్రతతో విధులు నిర్వహిస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించుకోవాలని అందుకు కావలసిన ప్రణాళికలను, చర్యలను చేపట్టాలనిఅన్నారు. ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురాం, మేనేజర్ కె.జనార్ధన్, భద్రత అధికారి ఎం.రమేష్, సర్వే అధికారి నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## మేడిపల్లిలో ఉచిత గుండె వైద్య శిబిరం

మెటుపల్లి, ప్రభాతవార్త:



మండలం లోని మేడిపల్లి గ్రామంలో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం గ్రామ ప్రజలకు ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో మొదలగు సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు చేశారు. ఆసుపత్రి డాక్టర్ విజయ్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... మేడిపల్లి గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతోనే ఈ వైద్య శిబిరం నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పీసు తిరుపతి రెడ్డి, ఇండియన్ యూత్ సభ్యులు ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



వేములవాడలో నిర్వహించిన కార్యక్రమానికి బుధవారం వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జగిత్యాల మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ అన్నారు.ఇందిరా గాంధీ ఆశయాల మేరకు మహిళలను స్వయం సాధికారత కలిగిన శక్తులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కార్యాచరణను అమలు చేస్తున్నదని తెలిపారు.

## ప్రతి ఒక్కరు దైవం పట్ల విశ్వాసంతో ఉండాలి

**-బ్రహ్మశ్రీ పాలెపు భరత్‌శర్మ**

ధర్మపురి,ప్రభాతవార్త :



ప్రతి ఒక్కరూ దైవం పట్ల విశ్వాసంతో కలిగి ఉండాలని బ్రహ్మశ్రీ పాలెపు భరత్‌శర్మ భక్తులకు సూచించారు.కార్తీకమాసం సందర్భంగా ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆవరణలో గల శేషప్ప కళావేదికపై బుధవారం కార్తీక పురాణ ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా భరత్‌శర్మ పురాణ ప్రవచనం గావించారు.కార్తీక మాసం యొక్క పవిత్రత గురించి వివరిస్తూ,భక్తులు ఆచరించాల్సిన నియమాలను సూచించారు.కార్యక్రమం అనంతరం దేవస్థానం పక్షాన అధికారులు ద్యావళ్ల కిరణ్,అలువాల శ్రీనివాసులు ఆయనను సన్మానించి స్వామి వారి శేషవస్త్రంతో పాటు ప్రసాదాన్ని అందించారు.

# గ్రంథాలయం శాంతి దేవాలయం

**రాజన్నసిరిసిల్ల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



గ్రంథాలయం శాంతి దేవాలయం లాంటిదని జిల్లా గ్రంథాలయం నాగుల సత్యనారాయణ గౌడ్ అన్నారు. బుధవారం జిల్లా గ్రంథాలయంలో జరిగిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా వారోత్సవాల్లో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రంథా లయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారానే నైతిక విలువలతో కూడిన బావి భారత పౌరులు తయారవుతారని ప్రపంచంలోని గొప్ప గొప్ప మేధావులు అందరూ గ్రంథాలయాలను నిరంతరం ఉపయోగించుకోవడం ద్వారానే వారు ప్రపంచ ప్రసిద్ధిగాంచారని అన్నారు. గ్రంథాలయాలను ఉపయోగించుకొని పోటీ పరీక్షలు అనే మెట్లను ఎక్కి విజయ తీరాలను చేరుకోవాలని సూచించారు. గ్రంథాలయాలతోనే సాధ్యమని అందుకే గ్రంథాలయం శాంతి దేవాలయం లాంటిదని పాఠకులకు, విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు బి శంకరయ్య కే మల్లయ్య, కే శ్రీనివాస్, సాయిబాబా, గులాం, రామకృష్ణ, ఉపాధ్యాయులు రమేష్, రాధా కిషన్, పాఠకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## జిల్లా పోలీస్ కార్యాలయం ప్రారంభం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల పోలీస్ కార్యాలయం బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్, పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి ,డీజీపీ జితేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో పోలీస్ మరింత నాణ్యమైన సేవలు అందించే విధంగా నూతన భవనాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఆధునిక టెక్నాలజీతో అందుబాటులోకి రావడం జరిగింది అన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ను తన చైర్ లో కూర్చోబెట్టిన మంత్రి పొన్నం ప్రభాకర్, డిజిపి జితేందర్ శుభా కాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఎస్పీ అఖిల్ మహాజన్ అధికారులు

## టిఆర్ఎస్ నాయకుల ముందు అరెస్ట్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన భాగంగా టిఆర్ఎస్ నాయకులను బుధవారం ముందస్తు అరెస్టులు చేయడం జరిగిందని పట్టణ అధ్యక్షులు చక్రపాణి అన్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలే కానీ ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం సరికాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను టిఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడం కాదు ప్రజలే ప్రభుత్వాన్ని తిరస్కరించే రోజులు ముందున్నాయని అన్నారు. మహిళా సంఘాలను బెదిరించి బహిరంగ సభకు తరలించాలని ఆలోచించారు. కెసిఆర్ ను విమర్శించే స్థాయి కాదన్నారు. ఈ అరెస్టులో నాయకులు బొల్లి రామ్మోహన్ పూర్ణచందర్ ,గూడూరు ప్రవీణ్, మనోజ్ కుమార్, శ్రీనివాస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## సీఎం పర్యటన నేపథ్యంలో బిఆర్ఎస్ నేతలు ముందస్తు అరెస్ట్

తంగళ్ళపల్లి,నవంబర్ 20,ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా తంగళ్ళపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులను బుధవారం ఉదయం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ సీఎం పర్యటన సందర్భంగా ముందస్తు అరెస్టులు చేయడం సరికాదన్నారు.అక్రమ అరెస్టులు కాదు పాలన సరిగా చేయాలని పేర్కొన్నారు.అరెస్ట్ అయిన వారిలో జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,నాయకులు పడిగల రాజు,సురభి నవీన్ రావ్,కొయ్యడ రమేష్,గణప మదన్ రెడ్డి,గనప శివజ్యోతి,గొడిశెల ఎల్లయ్య,గుండు ప్రేమ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

పెగడపల్లి- ప్రభాతవార్త:



సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన సందర్భంగా బిఆర్ఎస్ నాయకులను బుధవారం పోలీసులు ముందస్తు ఆరెస్ట్ చేసి పెగడపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, నాయకులు బాలసాని శ్రీనివాస్ గౌడ్, వెల్మ సత్యనారాయణ రెడ్డి, ఉప్పులంచ లక్ష్మణ్, చిందం తిరుపతి, ముద్దం మల్లేశం, భోగ లక్ష్మీనారాయణ, పెంటల శ్రీనివాస్‌లను ముందస్తు ఆరెస్ట్ చేశారు.

## యశోదలో న్యుమోనియా పేషంట్‌కు చికిత్స


కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:



దాదాపు 40 రోజుల ఇంటెన్సివ్ చికిత్సలో యాంటీ బయాటిక్స్, వెంటిలేటర్ సహాయంతో తీవ్రమైన న్యుమోనియా, సెప్సిస్ నుంచి పేషెంట్ నంగు శ్రీనివాస్ ను కాపాడినట్లు యశోద హాస్పిటల్స్ డాక్టర్ విశ్వేశ్వరన్ బాలసుబ్రహ్మణ్యం(ఎండీ, డీయం,పల్మనరీ మెడిసిన్) తెలిపారు...బుధవారం కరీంనగర్ యశోద హాస్పిటల్ లో ఆయన ప్రెస్ మీట్ నిర్వహించి పేషంట్ వివరాలు వెల్లడించారు...యశోద సోమాజిగూడ బ్రాంచ్ లో కరీంనగర్ కు చెంది నపేషెంట్ నంగు శ్రీనివాస్,50 ఏళ్ల వయస్సులో తీవ్రమైన న్యుమోనియా కారణంగా చికిత్స అందించినట్లు వెల్లడించారు...మొదట పేషంట్ పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నందున వెంటనే ఐసియుకి తరలించి,మెరుగైన చికిత్స అందించినట్లు తెలిపారు..స్కాన్ తో పాటు ప్రాథమిక పరీక్షల్లో న్యుమోనియా, లివర్ అబ్సెస్ ఉన్నట్లు తేలిందన్నారు..పరిస్థితి క్షీణించి వైరల్, సెప్సిస్ కారణంగా రోగిని వెంటిలేటర్‌పై ఉంచామన్నారు.. కాలేయపు నొప్పికి శస్త్రచికిత్స చేయడం జరిగిందన్నారు.పేషంట్ ప్రస్తుతం పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు..ప్రెస్ మీట్ లో యశోద హాస్పిటల్ డాక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు..

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తంగళ్ళపల్లి,నవంబర్ 20,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నక్కరవి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు బుధవారం ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బండి దేవదాసు మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్,మాజీ ఎంపీటీసీ బుస్స స్వప్నలింగం,గుర్రం కిషన్ గౌడ్,రాగిపెల్లి కిష్టరెడ్డి,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లెడ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామం నుండి లక్ష్మీపూర్ గుట్రాజుపల్లి వరకు వెళ్లే నూతన బ్రిడ్జి పనులను బుధవారం రోజున జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పరిశీలించడం జరిగింది.నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి పనులకు రూపాయలు నాలుగు కోట్లు కేటాయించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జి పనులలో నాణ్యత పాటించాలని ఎలాంటి అవకతవకలకు తావివ్వకూడదని బ్రిడ్జి నిర్మాణ పనుల మూలాన ప్రయాణికులు కొంత ఇబ్బంది గురవుతున్నారని తొందరగా బ్రిడ్జి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

రామగిరి ప్రభాతవార్త :

విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎన్ పి డి సి ఎల్ మంథని డి ఈ వి ప్రభాకర్ అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం తో పాటు కమాన్పూర్, రాజాపూర్ గ్రామాల్లో ప్రతి ఇంటికి తిరుగుతూ విద్యుత్ మీటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యుత్ పొదుపుగా వాడుకోవాలని కోరారు. బిల్లులో పెండింగ్ లేకుండా వెంట వెంట చెల్లించాలని సంస్థకు చేయూత నివ్వాలని కోరారు.ఆయన వెంట పెద్దపల్లి డిఇ రవి, మంథని ఏడి కనకయ్య, గోదావరిఖని ఏడి శ్రీనివాస్, రామగుండం ఏడి రమేష్, డిపి ఏడి చంద్రవర్దన్, డిపిఏడి విజయకుమార్, సబ్డివిషన్ ఏ ఈ అశోక్, సబ్ ఇంజనీర్ శ్రవణ్ సీనియర్ ఎల్ ఐ అశోక్, ఎల్ ఐ కృష్ణ, ఒ సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు

**- మాజీ సర్పంచ్‌ను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు**

రుద్రంగి, ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకులను, మాజీ సర్పంచ్లను పోలీసులు బుధవారం ముందస్తు అరెస్టు చేసి పోలీస్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులను, మాజీ సర్పంచ్లను అరెస్టు చేసి పోలీస్టేషన్కు తరలించడం హేయమైన చర్య అన్నారు. మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లులు చెల్లించకుండా రుద్రంగి మండలంలోని బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం సరికాదన్నారు. అరెస్టు చేసిన వారిలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, మాజీ సర్పంచ్లు గుగులోత్ మోహన్, గుగులోత్ మంగిలాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కంటె రెడ్డి, నాయకులు మాడిశెట్టి ఆనందం, గజన్లాల్, చెప్యాల గణేష్ తో పాటు తదితరులు ఉన్నారు.



# బల్మూరి ఈస్ బ్యాక్.. అంతా కాంగ్రెసే

మొదటి పేజీ తరువాయి...

ఆనాడు అయ్యో.. పాపం అన్న ఒక్క నినాదం, అధికార బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని, కాం గ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓటమి పాలు చేసింది. ఆనాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఓడిపోయిన బల్మూరి వెంకట్ 2021 నుండి 2023 నవంబర్ వరకు నియోజకవర్గంలో కాం గ్రెస్ పార్టీ నేతగా, ప్రజలకు అందుబాటులో ఉండి, చావులకు, బ్రతుకులకు, శుభకార్యాలకు అన్నింటికి హాజరవుతూ, ప్రజలతో మమేకమైపోయిన బల్మూరికి 2023 డిసెంబర్ అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం పార్టీ టికెట్ ఇవ్వకపోవడం, సింగాపూర్ రాజేశ్వర్‌రావు మనమడు ఒడితల ప్రణవ్‌కు టికెట్ ఖరారు కావడంతో ఎవరి మనస్సులో ఎమున్న వెంకట్, ప్రణవ్‌లు అధిష్టానం ఆదేశాల మేరకు కలిసే పనిచేసినప్పటికీ, ఆశించిన ఫలితం దక్కకపోవడంతో హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. ఆనాటి నుండి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్ని తానై, పార్టీని బలోపేతం చేయడానికి తనవంతుగా కృషి చేస్తూ వస్తున్నాడు. గడిచిన సంవత్సర కాలంలో ఒకటి, రెండు సార్లు బల్మూరి వెంకట్ నియోజకవర్గంలో పర్యటించినప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి నమ్మిన బంటుగా, హైద్రాబాద్ రాజధాని నగరంలో విద్యాశాఖకు సంబంధమైన అనేక పనుల్లో తలామునకలైపోయారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో మాత్రం ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన పలు రాజకీయ పార్టీల నేతలు, పాత నేతలు అందరూ ఒకటిగా కలిసిపోయారు. ఈ సందర్భంలోనే కాంగ్రెస్‌లో బల్మూరి వెంకట్ వర్గమని, ప్రణవ్‌బాబు వర్గమని, అభిప్రాయబేధాలు చోటు చేసుకున్నాయి. ఈ భేదాలకు నిదర్శనంగా ఇటీవల జమ్మికుంట, హుజూరాబాద్, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలలో బల్మూరి వెంకట్ వర్గంగా ముద్రపడిన ఏ ఒక్కరికి కనీసం మార్కెట్ డైరెక్టర్ పదవి అయిన లభించలేదని, కొంత మంది కాం గ్రెస్ నేతలు 15రోజులుగా బాహటంగా మాట్లాడుకుంటున్నారు. మొత్తానికి మార్కెట్ పాలకవర్గాలలో ఒడితల ప్రణవ్ మార్క్ స్పష్టంగా కనిపించడంతో, నియోజకవర్గంలో పదవులు వచ్చిన వారికి సంతోషం, రాని వారికి నిరుత్సాహంతో నిజంగానే రెండు వర్గాలుగా విడిపోయారు. దీనికి నిదర్శనంగా నవంబర్ 2వ తేదిన బల్మూరి వెంకట్ ఎమ్మెల్సీగా మొదటి జన్మదిన వేడుకలు హుజురాబాద్ నియోజకవర్గంలో హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, కమలాపూర్, ఇల్లందకుంట మండలాలతో పాటు నియోజకవర్గంలోని మేజర్ గ్రామపంచాయితీలో వందల సంఖ్యలో ఫ్లెక్సీలు జన్మదిన శుభకాంక్షలు తెలుపుతూ దర్శనమిచ్చాయి. వందలాది కేకులు కట్ చేసారు. దీనితో ఆనాడే బల్మూరి వెంకట్ ఇస్ బ్యాక్ అన్న సంకేతాలు నియోజకవర్గంలో 20రోజులుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. దీనికి తోడుగా బుధవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో ఒక ప్రైవేట్ కార్యాక్రమానికి హజరైన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌ను ప్రభాతవార్త ప్రశ్నించగా.. అనేక ఆసక్తికర విషయాలు వెల్లడించారు.

**హుజురాబాద్ గడ్డపై.. కాంగ్రెస్ జెండా ఎగురవేస్తా..** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను, ఒకటి తర్వాత మరొకటి అమలు చేస్తూ, సంవత్సర కాలంలో అన్ని వర్గాల ప్రజల మన్నలను పొందిందని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ప్రభాతవార్తతో అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, ఆ సంక్షేమ పథకాలను హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు అందించాలన్న సంకల్పంతో తాను సంవత్సర కాలం తర్వాత ప్రజల్లోకి ఎప్పటిలాగే వస్తున్నానని, 2025 జనవరి నుండి నెలలో వారం రోజులు హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సందర్శిస్తూ, ప్రజల అవసరాలను గుర్తించి, ప్రభుత్వ పరంగా ఆదుకుంటానన్నారు. మిత్రుడు ఒడితల ప్రణవ్‌తో తనకు ఎలాంటి మనస్పర్ధలు లేవని, ఆనాడు ప్రణవ్ ఆహ్వానిస్తే ఆయన గెలుపు కృషి చేసానని, తిరిగి ఈరోజు ప్రణవ్ తనను ఆహ్వానిస్తే హుజురాబాద్‌లో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేసి,



2028 చివరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తానని బల్మూరి వెంకట్ ప్రభాతవార్తతో తెగేసి చెప్పారు. హుజురాబాద్‌లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి తనను ఎవరు అడ్డుకోవడం లేదని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలో పాలన సంబంధించి సాధక, బాధకాలను అన్నింటిని సమన్వయం చేసుకుంటూ ప్రజల క్షేమం కోసం కృషి చేస్తానన్నారు. అన్ని వర్గాల ప్రజలకు, రైతులకు, నిరుద్యోగులకు, ఆడపడుచులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు.

**అంతా కాంగ్రెసే.. అంతరంగంలో ఎవరు..?**

హుజురాబాద్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు అనేక రాజకీయ పార్టీలకు చెందిన ప్రథమ, ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తలు బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరగా, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత హుజురాబాద్ నియోజకవర్గంలో, ఇంక ఎక్కువ శాతం ఇతర పార్టీల నుండి నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరికలు, కూడికలతో ఆరుమాసాలు గడిచిపోయింది. గడిచిన ఆరు మాసాల నుండి హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రభుత్వ పాలన తీరుతెన్నులపై ముఖ్యంగా, దళితబంధు లాంటి పథకాలపై చేస్తున్న నిరసన కార్యక్రమాలపై ఎమ్మెల్యే ప్రభుత్వంపై మాటలు జారడం, దానికి ప్రతివర్యగా ఒడితల ప్రణవ్ ప్రెస్‌మీట్‌లు పెట్టి ఖండించడం, ఆనావాయితీగా ఆరుమాసాల కాలం గడిచిపోయింది. హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులు లౌకికవాదంతో, అందరి గుండెల్లో అంతా కాంగ్రెస్ వాదులుగానే ముందుకు సాగిపోతున్నారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులంతా కాంగ్రెస్సే.. వారి అంతరంగాలలో ఎం ఉన్నది.. ఎవరు ఉన్నది.. ఒడితల ప్రణవా..? బల్మూరి వెంకట్..? అనేది నియోజకవర్గ ప్రజలకు అంతుపట్టడం లేదు. కాంగ్రెస్ పార్టీ నేతలు మాత్రం వారిద్దరిలో ఎవరి మనస్సును నొప్పించకుండా వారి సొంత పనులు కానీ, వారి మండలాలకు సంబందించిన పనులు గానీ, వారి గ్రామాలకు సంబంధించిన పనులు కానీ వారి ఇద్దరితో చేయించుకుంటున్నారు. ఎవరు, ఎవరి వర్గామో..? అంతుపట్టడంలేదని నియోజకవర్గ ప్రజలు చర్చోపచర్చలు జరుపుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, యడాది కాలం గడుస్తున్న ఈ తరుణంలో యాడాది కాలంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిగా ఒడితల ప్రణవ్ అన్ని తానై, కార్యక్రమాలను నిర్వహిస్తున్నాడు. ఏ ఒక్కనాడు ఇక్కడ జరిగే కార్యక్రమంలో కానీ, ఇల్లందకుంట దేవాలయంలో జరిగే రాములోరి కళ్యాణానికి కానీ బల్మూరి వెంకట్‌ను కనీసం ఆహ్వానించలేదన్న అపవాదులు ఎన్నో ఉన్నాయి.

**బల్మూరికి భారీ స్వాగతం..** ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జమ్మికుంట, హుజురాబాద్‌కు వచ్చిన సందర్భంగా బుధవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందుంట, కమలాపూర్ మండలాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చారు. కొత్తపల్లికి చేరుకోగానే, వందలాది మంది కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు బల్మూరి ఈస్ బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ, ఆయనకు పూలమాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుడిపాటి జయపాల్‌రెడ్డి, కర్ర భగవాన్‌రెడ్డి, చింతల శ్యాంసుందర్‌రెడ్డి, మొలుగూరి సదయ్య, రామకృష్ణ, ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, కసుబోజుల వెంకటేశ్వర్లు, సలీం పాషా, అయ్యప్ప శ్రీనివాస్, గూడెపు సారంగపాణి, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు బండి మల్లేష్, రాజు, యగ్గని శ్రీనివాస్, సంతోష్‌రావు, పండిల్ల శంకర్‌లతోపాటు వందలాది మంది కాంగ్రెస్ నేతలు బల్మూరికి స్వాగతం పలికి, ప్రభుత్వానికి మద్దతు తెలిపారు.

## పది ప్రత్యేక తరగతులను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** 4వ తేది నుండి ప్రారంభమైన పదవ తరగతి సాయంత్రం ప్రత్యేక తరగతులను జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హైస్కూల్‌లో జిల్లా విద్యాధికారి బి.జగన్‌మోహన్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు సమ్మేటివ్ అసెస్మెంట్ 1 ఎస్ఏ ఫలితాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులను కష్టపడి చదవాలని వారన్నారు. డిసెంబర్ నెల ఆఖరి వరకు సిలబస్ పూర్తి చేయాలని వారు కోరారు. విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ అందరూ పాఠశాలకు గైర్హాజరు కాకూడదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, సైన్స్ ఉపాధ్యాయులు ఆనందరావు, విద్యా దేవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్‌ల కింద పంట అవశేషాలకు నిప్పు పెట్టవద్దు

**- పవర్ గ్రిడ్ ఇంజనీర్ గౌతమ్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** 400కెవి విద్యుత్ లైన్‌ల కింద మంటలు పెడితే పెను ప్రమాదం సంభవిస్తుందని, హైటెన్షన్ విద్యుత్ లైన్ల కింద ఉన్న పంటల పొలాలలో పంట అవశేషాలకు నిప్పు పెట్టవద్దని పవర్ గ్రిడ్ చీఫ్ ఇంజనీర్ గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పరిధిలోని 400 కెవి విద్యుత్ లైన్‌ల కింద పంట అవశేషాలను తగలబెట్టవద్దని, పంట అవశేషాలు కాల్చే సమయంలో మంటలు చెలరేగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, రామగిరి, శ్రీరాంపూర్, సుల్తానాబాద్, పెద్దపల్లి, ఓదెల, పాలకుర్తి, ముత్తారం, మంథని, కమాన్‌పూర్, ఎలిగేడు మండలాలల్లో చాలా గ్రామాలలో 400 కెవి విద్యుత్‌లైన్ల కింద పంట సాగు ఎక్కువగా ఉందని తెలిపారు. పంట అవశేషాలను విద్యుత్ లైన్ కింద తగలబెట్టడం వల్ల విద్యుత్ సరఫరా అంతరాయంతోపాటు జంతువులు, మానవులకు హానీ జరిగే అవకాశం ఉందని, రైతులు ఈ విషయాన్ని గమనించి పంట అవశేషాలను విద్యుత్‌లైన్‌ల కింద తగలబెట్టడం మానుకోవాలని పేర్కొన్నారు.

## బ్యాంకులకు నిరంతరం కట్టుదిట్టంగా సెక్యూరిటీ

**- ఏసిపి శ్రీనివాస్ జీ**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:** ప్రజల ఆర్థిక అవసరాలకు అవసరమయ్యే ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులకు సెక్యూరిటీ నిరంతరం కట్టుదిట్టంగా ఉండాలని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణం, పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులను హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ తో కలిసి ఆయన సందర్శించి సెక్యూరిటీ, సిసి కెమెరాలను, ఇతర ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బ్యాంకు ఉన్నతాధికారులతో మాట్లాడుతూ... బ్యాంకు రక్షణ కోసం వారు తీసుకుంటున్న చర్యలు సిసి కెమెరాల విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా నిరంతరం ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. ఏదైనా అనుమానస్పందంగా గాని కొత్త వ్యక్తులు అనుమానస్పదంగా కనబడితే వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు. బ్యాంకుల భద్రత గురించి పలు సూచనలు ఇచ్చారు.

## వరి కొయ్యలను కాలోచ్చొద్దు కలియదున్నాలి

**తిమ్మాపూర్, ప్రభాతవార్త :** వరి కోతల అనంతరం మిగిలిన వరి కొయ్యలను కాల్చాకుండా పంట పొలంలో కల్యింపచేయాలని తిమ్మాపూర్ మండల వ్యవసాయ అధికారి సురేందర్ బుధవారం రైతులతో సమావేశమై ఆయన వరి కొయ్యలు కాల్చటం ద్వారా కలిగే నష్టాలను రైతులకు వివరించారు.



## అధునాతన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ లక్ష్యాలను సాధించాలి

**- సింగరేణి డైరెక్టర్ (పిపి అండ్ పా) జి.వెంకటేశ్వర్ రెడ్డి**

**- ఓసిపి 3ని సందర్శించిన డైరెక్టర్**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** అధునాతన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సింగరేణి డైరెక్టర్ (పిపి అండ్ పా) జి.వెంకటేశ్వర్ రెడ్డి ఉద్యోగులకు సూచించారు. ఓసిపి 3 ప్రాజెక్ట్ సింగరేణి డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్, పా జి.వెంకటేశ్వర్ రెడ్డి బుధవారం సందర్శించారు. ఓసిపి 3 ప్రాజెక్ట్ కార్యాలయంలో ఏరియా జిఎం బి.వెంకటయ్య, ముఖ్య అధికారులతో ముందుగా సమావేశమై వార్షిక లక్ష్యాలను సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం నూతనంగా కృషి భవన్‌లో ఏర్పాటు చేసి సిసి కెమెరాల పని తీరును పరిశీలించారు. యంత్రాల పని తీరు, ఉద్యోగుల యోగ క్షేమాల ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ నిరంతర పర్యవేక్షణ, తక్షణ స్పందించే విధంగాసిసి కెమెరాలు ఉపయోగపడుతాయని అన్నారు. అనంతరం ఆర్జీ 2 జిఎంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మొదటి సారి ఏరియాకు



వచ్చిన డైరెక్టర్ శాలువాతో సన్మానించి, మొక్కను అందించారు. వారి వెంట ప్రాజెక్ట్ అధికారి ఎస్.మధుసూదన్, ఎస్ఓటుజిఎం రాముడు, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, సర్వే అధికారి నరసింహ రావు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్ తదితరులున్నారు.

# పారమిత విద్యార్థుల క్షేత్ర పర్యటన



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా బుధవారం వరంగల్ జిల్లాలోని జంతుప్రదర్శనశాల, భద్రకాళి టెంపుల్, వరంగల్ ఫోర్ట్ ను విద్యార్థిని విద్యార్థులు సందర్శించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు. క్షేత్ర పర్యటనలో భాగంగా 4వ తరగతి విద్యార్థులు వరంగల్ జిల్లాలోని జంతుప్రదర్శనశాలలో రకరకాల జంతువులను ప్రత్యక్షంగా చూసి జంతువుల యొక్క ఆహారపు అలవాట్లు, వాటిని ప్రత్యక్షంగా చూసి విశేషాలను తెలుసుకుని ఎంతో మురిసిపోయారన్నారు . భద్రకాళి టెంపుల్లో అమ్మవారిని దర్శించుకుని అమ్మ వారి మహిమల గురించి తెలుసుకున్నారు. కాకతీయుల కాలంలో నిర్మించిన వరంగల్ ఫోర్ట్ ను సందర్శించి అక్కడి కళాతోరణం విగ్రహాల గొప్పతనం, శిల్పుల నేర్పరితనం, కాకతీయుల పాలన యొక్క గొప్ప తనాన్ని ఆ ప్రాంతంలోని గైడ్ లను, వేద పండితులను ఇంటర్వ్యూ విధానంలో అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా పారమిత పాఠశాలల ఛైర్మన్ డా:ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ రోజు రోజుకు అంతరించి పోతున్న వివిధ రకాల జంతువులను కేవలం పుస్తకాలు, అంతర్జాలం వరకు మాత్రమే పరిమిత మైన సమయంలో ప్రత్యక్షంగా జంతువులను చూపిస్తు వాటి గురించి తెలుసుకోవడం శిల్పుల యొక్క గొప్ప తనాన్ని కళ్ళకు కట్టే విధంగా చూపిస్తూ కళల యొక్క గొప్ప తనాన్ని వివరించడం,దేశ సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్ తరాల వారికి అందించాలనే సత్సంకల్పంతో ఈ విజ్ఞాన విహార యాత్ర నిర్వహించామనీ తెలిపారు..అదేవిధంగా ఈ యాత్ర విద్యార్థులకు మానసికోల్లాసానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ క్షేత్ర పర్యటనకు సహకరించిన తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనుకర్ రావు, వినోదరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, సమన్వయ కర్త శ్వేత,ఉపాధ్యాయులు,విధ్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు పై సమావేశం

**పోలింగ్ కేంద్రాల సంఖ్యను పెంచేలా ప్రణాళిక సిద్ధండి**

**ఆర్ఓ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు**



**కరీంనగర్, ప్రభాత వార్త:** ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుపై బుదవారం కరీంనగర్ కలెక్టరేట్ లోని ఆర్డీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో డిఆర్ఓ ఎలక్ట్రోల్ ఆఫీసర్ బి. వెంకటేశ్వర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ ఓటరు నమోదు అధికారి బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఈసారి ఓటర్ల సంఖ్య పెరిగినందున పోలింగ్ కేంద్రాల పెంపునకు కృషి చేయటం జరుగుతుందనీ తెలిపారు. ఓటర్ల సంఖ్య పెరిగినందున పోలింగ్ కేంద్రాల సంఖ్యను పెంచేలా ప్రణాళిక సిద్ధం చేసుకుంటూ అదనంగా 100 పోలింగ్ కేంద్రాల వరకు పెంచాల్సి ఉంటుందని అన్నారు. ప్రతి గ్రామంలో ఓటర్ల సంఖ్య ఆధారంగా అదనంగా మరో పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 30 న ఓటరు తుది ముసాయిదా జాబితా ప్రకటిస్తారు. అప్పటివరకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు దరఖాస్తు చేసుకోవడమే లక్ష్యంగా అధికార యంత్రాంగం పనిచేస్తుందనీ తెలిపారు. ఓటరు నమోదుపై 15 జిల్లాలు 271 మండలాల పరిధిలో గోడపత్రికలు, కరపత్రాలు ఇతర చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. దీంతో ఓటరు నమోదుకు ముందుకు వచ్చారన్నారు.గతంతో పోలిస్తే ఈసారి ఓటర్ శాతం పెరిగిందని తుది జాబిత వరకు ఓటర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు పారదర్శకంగా ఓటరు జాబితా ను రూపొందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సిరాజ్ హుస్సేన్ షేక్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిది నాంపల్లి శ్రీనివాస్, సిపిఐ పార్టీ ప్రతినిధి మిల్కూరి వాసుదేవ రెడ్డి, టిడిపి పార్టీ ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య, ఎంఐఎం పార్టీ ప్రతినిధి బర్కత్ ఆలి, బీ.ఎస్.పి పార్టీ ప్రతినిధి సిరిసిల్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు లేకుండా చూడాలి

**తెలంగాణ బియ్యానికి ఇతర ప్రాంతాల్లో డిమాండ్**

**నిబంధనలు పాటిస్తే సమస్యలు తలెత్తవు**

**ధాన్యం సేకరణ ప్రక్రియను ప్రతిరోజు పర్యవేక్షించాలి**

**పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్**




**కరీంనగర్, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి ఖరీఫ్ ధాన్యం సేకరణ, మిల్లులకు తరలింపు, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఈనెల 18 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 7707 కొనుగోలు కేంద్రాల్లో 14.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. పంటను తూకం వేసిన తరువాత వెంటవెంటనే రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని వివరించారు. సన్న రకాలకు క్వింటాల్ కు 500 బోనస్ అందిస్తున్నమన్నారు.రైతులు ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు పంటను అమ్ముకొని నష్టపోకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతిరోజు కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ, సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు. నిర్వాహకులు, మిల్లర్లు నిబంధనలు పాటించేలా చూడాలన్నారు. నిబంధనలు పాటించకుంటే కఠినంగా వ్యవహరించాలని సూచించారు. దొడ్డు రకం, సన్న రకాలకు వేరువేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. సన్న రకం ధాన్యాన్ని గుర్తించేందుకు సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. సన్న రకం ధాన్యాన్ని గుర్తించేందుకు కొనుగోలు కేంద్రానికి ఒకటి చొప్పున గ్రెయిన్ కాలిపర్ యంత్రం అందించాలన్నారు. సన్న రకం శాంపిళ్లను డిస్ ప్లేగా ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ బియ్యానికి డిమాండ్.. తెలంగాణలో పండించే తెలంగాణ సోనా ఆర్ఎన్ఆర్ తదితర రకాల బియ్యానికి ఇతర ప్రాంతాల్లో మంచి డిమాండ్ ఉందన్నారు.రాష్ట్ర ప్రజలకు అందించడంతోపాటు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. మిల్లర్లకు పారదర్శకంగా ధాన్యం కేటాయిస్తున్నామన్నారు. రైతులు అందించే ధాన్యంలో కోతలు విధించకుండా చూడాలన్నారు... కోతకు వచ్చాకే పంటను కోయాలి.. రైతులు తొందరపడకుండా, పొలం కోతకు వచ్చిన తర్వాతే పంటను కోయాలని సూచించారు. పచ్చిగా ఉన్నప్పుడు పంటను కోస్తే ఇబ్బందులు ఉంటాయని వ్యవసాయ అధికారులు రైతులకు చెప్పాలన్నారు. ఈ విషయమై హార్వెస్టర్ల యజమానులకు, రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఆరబెట్టి తప్ప,తాలు లేకుండా కేంద్రానికి తీసుకొచ్చే పంటకు కోతలు లేకుండా,మద్దతు ధర కూడా లభిస్తుందని రైతులకు వివరించాలన్నారు. జిల్లాలో 340 కొనుగోలు కేంద్రాలు.. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు వాన కాలంలో 55 దొడ్డు రకం, 45 సన్న రకాలు సాగు చేశారన్నారు. 340 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటివరకు 1,23,000 టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరినట్లు చెప్పారు. మిల్లర్లు, క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ రైతులకు ఇబ్బంది రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ (రెవిన్యూ), ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సహకార అధికారి రామానుజాచారి, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా సివిల్ సప్లై అధికారి నర్సింగరావు, మేనేజర్ రజనీకాంత్, మార్కెటింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. రైస్ మిల్ అసోసియేషన్ సభ్యులతో కమిషనర్ సమావేశం.. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్,రైస్ మిల్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలను సభ్యులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. గన్ని సంచుల కొరత తీర్చడంతోపాటు బాయిల్డ్ రైస్ మిల్లింగ్ చార్జీలు పెంచాలని కమిషనర్ ను కోరారు.




## ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వెలిచాల రాజేందర్‌రావు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వేములవాడలో హెలిప్యాడ్ వద్ద వెలిచాల రాజేందర్ రావు బుధవారం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజేందర్ అన్న. ఎలా ఉన్నావు.. బాగున్నావా.. అని ప్రత్యేకంగా పలకరించినట్లు వెలిచాల తెలిపారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరకు తీసుకొని ఆత్మీయంగా పలకరించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని రాజేందర్ రావు తెలిపారు. ఎంతో పోరాట పటిమ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోని గొప్ప నగరంగా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకున్న నేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని వెలిచాల రాజేందర్ రావు స్పష్టం చేశారు.

## ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి

# సీఎం అనవసరమైన వ్యాఖ్యలు

**బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్ రావు**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజన్న దేవాలయాన్ని కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీమ్ పరిధిలోకి తీసుకువచ్చిన ఘనత కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దేననీ కరీంనగర్ బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. బుధవారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన సందర్భంగా బండి సంజయ్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. బండి సంజయ్ కుమార్ కేంద్రమంత్రి అయ్యాక చేస్తున్న అభివృద్ధి పనులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కనబడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రమంత్రి అయ్యాక బండి సంజయ్ కుమార్ వేములవాడ ఆలయ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించారని , అందులో భాగంగా ఇటీవల కేంద్ర ఆర్కిటెక్చర్ బృందం రాజన్న ఆలయం మాస్టర్ ప్లాన్ తో పాటు పరిసరాలన్నిటినీ పరిశీలించిందన్నారు. బండి సంజయ్ కుమార్ చొరవతో కోట్ల రూపాయల నిధులతో రాజన్న దేవాలయ ముఖ చిత్రం మారనుందన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర ప్రభుత్వ నిధులతో చొప్పదండి, మానకొండూరు నియోజకవర్గాలలో చేయిస్తున్న అభివృద్ధి పనుల విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కలుపుకొని పోయి శంకుస్థాపనలు చేసిన విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియదా.అని ప్రశ్నించారు... కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడుతుంటే ముఖ్యమంత్రి చిల్లి గవ్వ తేలేదని మాట్లాడడం అవివేకమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం , సీఎం రేవంత్ రెడ్డి తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి పనికిమాలిన రాజకీయ వ్యాఖ్యలు చేస్తుందని ఆయన మండిపడ్డారు ఆరు గ్యారంటీలు, 420 హామీలు, డిక్లరేషన్లు అన్నింటినీ కాంగ్రెస్ గాలికి వదిలేసిందని, నేడు ఉద్దెర ముచ్చట్లు మాట్లాడుతూ, అనవసరమైన రాజకీయాలు చేస్తుందని ఆయన విమర్శించారు.

## అభివృద్ధి ప్రధాతకు ఆత్మీయ స్వాగతం

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ కేంద్రంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనల కోసం బుధవారం వచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి పుష్పగుచ్చంతో మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఘనస్వాగతం పలికారు.



# మత్తు పదార్థాలతో విద్యార్థులు జీవితాలను నాశనం చేసుకోవద్దు

**- ఎక్సైజ్ ఎస్ఐ తమ్మిశెట్టి వినోద్ కుమార్**

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



చదువుకునే సమయంలో విద్యార్థులు మత్తు పదార్థాలను సేవించి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎక్సైజ్ ఎస్ఐ తమ్మిశెట్టి వినోద్ కుమార్ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని న్యూ శాతవాహన హైస్కూల్ లో ప్రపంచ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మత్తు పదార్థాలు - అనార్థాలు అనే అంశం పై విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.... ప్రతి విద్యార్థి మత్తు పదార్థాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, వాటిని సేవించడం వల్ల భవిష్యత్తు అంధకారం అవుతుందని అన్నారు. విద్యార్థులు పాఠశాల నుండి ఇంటికి వెళ్ళిన తర్వాత సోషల్ మీడియా పై దృష్టి పెట్టకూడదని, దాని వల్ల భవిష్యత్తు అంధకారం అవుతుందని అన్నారు. తల్లిదండ్రుల ఆలోచనలను గౌరవించి చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. మీ పరిసర ప్రాంతాల్లో మత్తు పదార్థాలు, గంజాయి, హెరాయిన్, కొకైన్ తదితర వాటిని వాడుతున్నట్లు మీ దృష్టికి వచ్చిన 1098 కు ఫోన్ చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి యూనిఫాం లేని పోలీసుగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలచే మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వకుళాభరణం వెంకటేశ్వర్లు, పరాంకుశం కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది చిరంజీవి, కార్తీక్, శృతి, ఉపాధ్యాయులు రాజేష్, షాహిన్, కుమారి, రిజ్వాన, నాజియా, హరీష, శిరీష, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత స్థాయికి ఎదగాలి

**- ఎక్సైజ్ ఎస్ఐ సౌమ్య**

జమ్మికుంట, ప్రభాత వార్త:

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో కష్టపడి చదివి ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని జమ్మికుంట ఎక్సైజ్ ఎస్ఐ సౌమ్య అన్నారు. బుధవారం అంతర్జాతీయ పిల్లల దినోత్సవం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని కాకతీయ హైస్కూల్ లో మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎక్సైజ్ ఎస్ఐ సౌమ్య హాజరై మాట్లాడుతూ.... విద్యార్థులు మాదకద్రవ్యాలు వాడటం వల్ల పలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉన్నప్పుడే భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, నాశముక్త్ భారత్ అభియాన్ అధికారి టి. మాలతి, పాఠశాల అధ్యాపక బృందం, ఎక్సైజ్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ కట్టడాలను నిర్మిస్తే ఉపేక్షించేది లేదు

**- మున్సిపల్ కమీషనర్ ఎండి. ఆయాజ్**

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ ఎలాంటి అనుమతులు లేకున్న ఇండ్లు కట్టిన, అక్రమంగా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన ఉపేక్షించేది లేదని మున్సిపల్ కమీషనర్ ఎండి. ఆయాజ్ అన్నారు. బుధవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రభుత్వ మున్సిపల్ కు సంబంధించిన ప్రభుత్వ భూమిని అక్రమించి నిర్మించిన ఇంటి యజమానికి పలుమార్లు నోటీసులు ఇచ్చామని, బుధవారం రాత్రి వరకు అక్రమించిన భూమిని ఇంటి యజామాని కూల్చివేస్తే పక్క నిర్మాణ స్థలానికి సమస్య లేకుండా ఉంటుందని, లేనియెడల మున్సిపల్ జెసిబితో కూల్చివేస్తామని హెచ్చరించారు. టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తి కొలతలు చేసి ప్రభుత్వ భూమిని అక్రమించినట్లు తేల్చారని ఆయన ఆయన అన్నారు. మున్సిపల్ పరిధిలో ఇంటి పర్మిషన్లు కావాలనుకునే వారు కార్యాలయంలో సంప్రదించాలని ఆయన అన్నారు. ప్రభుత్వ రుసుం కాకుండా ఎటువంటి లంచాలు అడిగిన మున్సిపల్ కమీషనర్ గా నాకైన, ఏసిబి అధికారులకు అయిన సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, ప్రదీప్ కుమార్, వార్డు ఆఫీసర్ రామరాజు, మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## చెరువు శిఖంలో అక్రమంగా నిర్మించిన చర్చిని తీసివేయాలి

ప్రభాతవార్త ఎలిగేడు

ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామంలో చెరువు శికము భూమిని అక్రమంగా ఆక్రమించి చర్చిని నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలని బుధవారం బిజెపి నాయకులు తహసిల్దార్ బషీరుద్దీన్ కు వినతి పత్రం అందజేశారు ప్రభుత్వ చెరువు శిఖంలో నిర్మించిన చర్చిని తీసివేయాలని కోరారు

# బ్యాంక్ అధికారులకు సూచనలు చేసిన ఏసిపి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని చల్లూరు, వీణవంకలోని యూనియన్ బ్యాంక్, వీణవంక మండల కేంద్రంలోని సహకార బ్యాంక్ అధికారులకు బుధవారం హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ, జమ్మికుంట రూరల్ సిఐ కోరె సురేష్, ఎస్ఐ తోట తిరుపతి లు రాయపర్తిలో జరిగిన బ్యాంక్ దోపిడి గురించి వివరించి ఆయా బ్యాంక్ అధికారులతో ఇక్కడి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు చేశారు. అంతేకాకుండా బ్యాంక్ లాకర్లను, సిసి కెమెరాలు పనితీరును, సెక్యూరిటీ తీసుకోవాల్సిన జాగ్రత్తలను పరిశీలించి జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి అనుమానాలు కలిగిన వెంటనే దగ్గర్లోని పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించి నష్టం జరగకుండా జాగ్రత్త పడాలని వివరించారు.

# పత్తి గరిష్ట ధర రూ. 6850

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో బుధవారం 50 వాహనాల్లో 511 విడి పత్తిని విక్రయానికి తీసుకురాగా క్వింటాళ్ పత్తి గరిష్ట ధర రూ. 6850, మోడల్ ధర రూ. 6700, కనిష్ట ధర రూ. 6550 ధరలు చెల్లించి ఖరీదు వ్యాపారులు కొనుగోలు చేశారు. 7గురు మంది రైతులు 11 క్వింటాళ్ళ పత్తిని బస్తాల్లో తీసుకురాగా గరిష్ట ధర రూ. 6500, మోడల్ ధర రూ. 6350, కనిష్ట ధర రూ. 6000 పలికింది. రైతులు పత్తిని ఎండబెట్టి నాణ్యమైన పత్తిని మార్కెట్ కు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం రైతులకు సూచించారు.

హుజూరాబాద్ వార్త

# దళితబంధు విడుదలకు ఆలస్యం ఎందుకు..?

**- జెడిఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు**

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

హుజూరాబాద్ నియోజకవర్గంలోని దళితులందరికి దళితబంధు రెండో విడుత నిధులు విడుదల చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఆలస్యం చేస్తుందో.. అర్థం కావడం లేదని, జనతాదళ్ (సెక్యూలర్) పార్టీ జెడిఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితబంధు రెండోవ విడుత నిధులు ప్రభుత్వం విడుదల చేస్తే, దళితులకు నిరసన తెలిపే అవసరం ఎముంటుందని ఆయన ప్రశ్నించారు. అణగారిన బడుగు, బలహీన వర్గాల ఆవేదనను ప్రభుత్వ పెద్దలు అర్థం చేసుకోకపోతే వారికి దిక్కు ఎవరని ఆయన మండిపడ్డారు. బ్యాంకులో ఉన్న నిధులపై ఫ్రీజింగ్ ఎత్తివేయడానికి ఇంత రాద్ధాంత అవసరామా...? అని, కాంగ్రెస్ పార్టీ అలసత్వాన్ని విడనాడి దళిత ప్రజలకు న్యాయం చేయాలని వాసు వడ్లూరి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డితో పాటు ఎస్సి కార్పోరేషన్ చైర్మన్‌ను దళితుల పక్షాన ఆయన డిమాండ్ చేసారు.

# అథ్లెటిక్స్‌లో రాణించిన కమలాపూర్ ఎంజెపి టిబిసిడబ్ల్యూఆర్జెసి విద్యార్థి

కమలాపూర్, ప్రభాత వార్త:

జెఎన్ఎస్ అథ్లెటిక్స్ ఫీల్డ్‌లో జరిగిన 68వ ఎస్‌జిఎఫ్‌ఎల్ అథ్లెటిక్స్ అండర్ - 17 రాష్ట్ర స్థాయి పోటీలలో ఎంజెపి టిబిసిడబ్ల్యూఆర్జెసి కమలాపూర్ నుండి రెండవ సంవత్సరం సిఈసి విద్యార్థి సాయి రామ్ షాట్ పుట్ లో రెండవ స్థానం సాధించాడు. సాయిరామ్ అద్భుత ప్రదర్శనతో జాతీయ స్థాయి పోటీల్లో స్థానం సంపాదించగా ప్రిన్సిపాల్ కవిత రెడ్డి సాయిరామ్ కృషిని, అంకితభావాన్ని కొనియాడుతూ అతడిని అభినందించారు.

# ఘనంగా రాసమల్ల రోజా సంస్మరణ సభ

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని చర్చికాలనీకి చెందిన నేత్రదాత రాసమల్ల రోజా (31) ఈనెల 10న మృతి చెందగా నేత్రదానం చేశారు. ఈ సందర్భంగా నేత్రదాత రోజా నివాసంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన బంధు మిత్రులకు నేత్ర, అవయవ, శరీర దానాలపై కరీంనగర్ జిల్లా కన్వీనర్ మచ్చగిరి నరహరి, డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, రావికంటి రాజు అవగాహన కల్పించి కుటుంబ సభ్యులకు జ్ఞాపికను కౌన్సిలర్ రావికంటి రాజు ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన భర్త రవి కుమార్, కూతురు నిహారిక, కుమారుడు కార్తికేయ, సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, చిటికేసి శివానందయ్య, చిదురాల శ్రీనివాస్, ముత్యాల జగదీశ్వర్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

# సమగ్ర సర్వేను తనిఖీ చేసిన సిపిఓ

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం బేగంపేట గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న సమగ్ర సర్వేను బుధవారం సిపిఓ రవీందర్ తనిఖీ చేసి ఎన్యుమరేటర్స్ కు తగు సూచనలు జారీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన సమగ్ర సర్వేను మరింత వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శైలజా రాణి, సూపర్ వైజర్ శారద, పంచాయతీ కార్యదర్శి రత్నా కర్ మరియా ఎంపీ ఎస్ ఓ శైలజ, ఎన్యుమరే టర్లు పాల్గొన్నారు.

# స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

### కళ్లకు గంతలతో ఏఐఎస్ఎఫ్ నిరసన

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త :



పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజ్ రియంబర్స్మెంట్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక చౌరస్తా వద్ద కళ్ళకు గంతులతో నిరసనను వ్యక్తం చేశారు . ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలసాని లెనిన్, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం లు మాట్లాడుతూ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే విద్యార్థులు చదువుకునేదెట్లని, రాష్ట్ర సర్కార్ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతూ విద్యార్థుల పట్ల వివక్షతను చూపుతుందని మండిపడ్డారు. పెండింగులో ఉన్న బకాయిలు 8 వేల కోట్ల రూపాయలు విడుదల చేయకపోవడంతో, రాష్ట్ర వ్యాప్తంగా 14 లక్షల మంది విద్యార్థులు అనేక ఆర్థికపరమైన అవస్థలు ఎదుర్కొంటున్నారని, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇతర వృత్తివిద్య కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలలో డబ్బులు కట్టి టి.సి ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకోలేక ఉన్నత చదువులను మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని, దీనితో విద్యార్థులు తీవ్ర మానసిక ఆవేదన చెందుతున్నారని అన్నారు. 11 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల చేయటంలో నిర్లక్ష్యం చేయటం సిగ్గుచేటని, పాలకులు మారిన విద్యార్థుల జీవితాలు మారటం లేదని, ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిల విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్నకొండ సాయి ,ఆజాద్, గొడిసెల ప్రణీత్, రాకేష్, నగేష్, అవినాష్,నాగరాజు, నవీన్, రాజు ,సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

### కన్నుల పండుగగా రథోత్సవం

పెద్దపల్లి ప్రభాతవార్త:

మండలం లోని దేవునిపల్లి గ్రామంలో సుప్రసిద్ధమైన లక్ష్మి నరసింహ స్వామీ రథోత్సవం, జాతర మహోత్సవంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి వేదమంత్రాల సాక్షిగా ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు. లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవం ఎంతో వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. భక్తులు రథోత్సవంలో పెద్ద ఎత్తున పాల్గొని దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు. ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ముద్దసాని శంకరయ్య, ఆలయ అర్చకులు, ఆలయ డైరెక్టర్లు, కమిటీ సభ్యులు, బొక్కల సంతోష్, తలారి సాగర్, శ్రీపతి సుమన్, మాజీ సర్పంచులు, గంట రమేష్, అడేపు వెంకటేష్, పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్లు, నూగుళ్ళ మల్లయ్య, బూతగడ్డ సంపత్, బోడ్డుపల్లి శ్రీనివాస్, చిటి



అశోక్, గొడ్డేటి రాజయ్య, చం ద్రయ్య, గౌస్, గట్టయ్య, వెంకటేష్, అనిల్, కుమార్,,భక్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను పరిశీలించిన రాష్ట్ర మహిళా కమిటీ సభ్యురాలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను బుధవారం రోజున రాష్ట్ర మహిళా కమిటీ సభ్యురాలు కటారి రేవతి రావు పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులను వారికి అందుతున్న సౌకర్యాలపై వివరాలు ప్రిన్సిపల్ శ్రీలత ను అడిగి తెలుసుకున్నారు. అలాగే వంట గదిలో అపరి శుభ్రంగా ఉందని, ప్రహరీ గోడ నిర్మాణం ఎత్తుగా లేదని, పిల్లలకు చలికాల దృశ్య బెడ్ షీట్లను అందించాలని కోరారు. అలాగే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలను సంపాదించుకోవాలని, మంచి విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచిం చారు. విద్యార్థులకు వేడినీటి సమస్య ఉందని తెలిపారు. పాఠశాలలో 298 మంది విద్యార్థి నీలు చదువుతున్నారని ప్రిన్సిపాల్ శ్రీలత తెలిపారు. ఈ పాఠశాలలో ఉన్న ప్రహరీ గోడ నిర్మాణ విషయంలో ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని రాష్ట్ర మహిళా కమిటీ సభ్యురాలు కటారి రేవతి రావు తెలిపారు. అలాగే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా మంచి భోజనాన్ని అందించాలని కోరారు. అనంతరం విద్యార్థినిలతో సహపంక్తి భోజనాన్ని చేశారు. వారి వెంట పెద్దపల్లి సిడిపిఓ కవిత, ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట లక్ష్మి ,పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత , ఉపాధ్యాయురాలు శ్రీదేవి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాటకుల అనిల్, మాజీ సర్పంచ్ గొడిసెల రవి తదితరులు ఉన్నారు.

# కొనసాగుతున్న కాంటాక్ట్ కార్మికుల నల్ల బ్యాడ్జీల నిరసన

పాలకుర్తి ప్రభాతవార్త:

కేశొరాం సిమెంట్ కంపెనీ కాంట్రాక్ట్ కార్మికుల నల్ల బ్యాడ్జీల నిరసన కార్యక్రమం రెండో రోజు కూడా కొనసాగింది. దీపావళి బోనస్ విషయంలో యాజమాన్యం చేస్తున్న జాప్యాన్ని నిరసిస్తూ కార్మికులు నల్ల బ్యాడ్జిల్లా నిరసన కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. బుధవారం సాయంత్రం యూనియన్ అధ్యక్షుడు కౌశిక హరి కర్మాగారం ఆవరణలో కార్మికులను కలిసి సమాలోచనలు చేశారు. యాజమాన్యం తెగేవరకు లాగకుండా గతంలో ఇస్తున్న మాదిరిగానే కాంటాక్ట్ కార్మికులకు బోనస్ ఇవ్వాలని ఆయన ఇటీవల కంపెనీ అధికారులను కలిసి సమ్మె నోటీస్ అందజేశారు. ఎక్కడ కూడా రాజీ పడకుండా బోనస్ సాధించేవరకు కార్మికులంతా ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్ ఇతర యూనియన్ నాయకులు బత్తినిసతీష్, పెరుమాండ్ల రమేష్, వేల్పుల సంపత్, ముల్కనూరు శ్రీధర్, సాదిక్ పాషా, కొమురయ్య, కొమ్ము శ్రీనివాస్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త:



పెద్దపల్లి పట్టణంలోని బందంపల్లి , తెనుగువాడ 1, 33 వ వార్డుల్లో టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో 84.42 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ ల నిర్మాణాల కోసం స్థానిక కౌన్సిలర్లు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయ రమణారావు శంకుస్థాపనలు చేశారు. మండలంలోని చీకురాయి, బంధంపల్లి గ్రామాలలో ఐకెపి, సింగిల్ విండోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, కాంగ్రెస్ కౌన్సిలర్లు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పెద్దపల్లి వార్త

## సిసి రహదారికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 11 వ వార్డు శాస్త్రి నగర్లోని సిసి రహదారికి సుల్తానాబాద్ పురపాలక సంఘం టియుఎఫ్ఐడిసి నిధుల తో చేపట్టిన పనులకు ఎమ్మెల్యే విజయరమణారావు భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనలకు అత్యధిక నిధులు కేటాయిస్తూ పట్టణాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు . శాస్త్రీయ నగర్ లోని అన్ని రహదారులకు సిసి రోడ్లు మంజు చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత రాధాకృష్ణ, మార్కెట్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, మాజీ సర్పంచ్ సాయిరి పద్మ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, అబ్బయ్య, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు

## జాతరలో గాయత్రి విద్యార్థుల ఎన్ఎస్ఎస్ సేవలు

పెద్దపల్లి ప్రభాతవార్త:



దేవుని పల్లి లక్ష్మీనరసింహస్వామి జాతరలో గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలకు చెందిన ఎన్.ఎస్. ఎస్ విద్యార్థుల సేవా కార్యక్రమాలను అందించారు. పోలీసు శాఖ కు సహాయకరంగా ఉంటూ భక్తులను అప్ర మత్తం చేస్తూ క్యూలైన్లు నిర్వహించడం, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, రక్షణ చర్యలతోపాటు పలు రకాల సేవలు అందించారు. నరసింహ స్వామిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు కూడా విద్యార్థుల సేవల ను అభినందించారు. బసంత్ నగర్ ఎస్.ఐ. స్వామి కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్ , ప్రిన్సిపాల్ రవిందర్ , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సమద్, అధ్యాపకబృందం రాజు, ఆమని ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలను అభినందించారు.

## ఎస్టేట్, సర్వే అధికారులతో జిఎం ఎస్టేట్ సమీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1, 2, 3 ఏరియాల్లో ఎస్టేట్, సర్వే అధికారులతో ఎస్టేట్స్ సంబంధించిన విషయాలపై జిఎం ఎస్టేట్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాధాకృష్ణ, ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్‌తో కలిసి బుధవారం సమీక్షించారు. భూసేకరణ పురోగతి, జిడికె కోల్ మైన్స్ బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలగకుండా ఉండేందు కోసం భూసేకరణకు సంబంధించిన విషయాలను ఈ సందర్భంగా చర్చించారు. అనంతరం జిఎం ఎస్టేట్స్ రాధాకృష్ణను ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం ఎస్టేట్స్ కుమారస్వామి, కార్పొరేట్ ఎస్టేట్ అధికారులు జి.సురేష్, పి.శ్రీనివాస్, తౌర్య, ఏరియా సర్వే అధికారి దేశాయ్, ప్రభాకర్, రాజు, ఎస్టేట్ అధికారులు సునీత, కె.సాంబశివ రావు తదితరులున్నారు.



# సింగిల్ విండో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆదర్శం

..రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్

**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ అన్నారు ఈ మేరకు బుధవారం పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రుక్మాపూర్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఈ సందర్భంగా మాట్లాడారు ప్రతి వరికుప్పలు తిరిగి మాయిచ్చర్ పర్సంటేజీ పరిశీలించి చూశారు ఇక్కడ రైతులు వరి పంటను పూర్తిగా ఆరాకనే కోస్తున్నారని రైతులను అభినందించారు. సెంటర్ నిర్వాహకుల పనితీరు పరిశీలించి అభినందించారు. ఇంత ఇంతకుముందు తనిఖీ చేసిన చిగురుమామిడి కేంద్రానికి రుక్మాపూర్ తేడాలను వివరించారు. చిగురుమామిడి మండల కేంద్రంలో రైతులు పూర్తిగా ఆరక ముందే పొలాలను కోశారని దీనివల్ల మాయిచ్చర్ శాతం అధికంగా ఉందని కానీ ఇక్కడి రైతులు పూర్తిగా ఆరాకనే కోశారని మాచర్ల శాతం చాలా తక్కువ ఉన్నందున వెనువెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు ధాన్యం సరఫరా చేయడానికి సులభంగా ఉంటుందని తెలిపారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా సహకార అధికారి రామానుజ చార్యులు, డిఎసిఒ నర్సింగరావు, డిఎం రజనీకాంత్ సివిల్ సప్లై తహశీల్దార్ చొప్పదండి, సొసైటీ కార్యదర్శి కళ్యాణ్ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# చొప్పదండి వార్త



## విశ్రాంత ఉపాధ్యాయుడు అనారోగ్యంతో మృతి

చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండి పట్టణానికి చెందిన విశ్రాంతి ఉపాధ్యాయుడు అనారోగ్యంతో మృతి చెందారు ఈ మేరకు పట్టణానికి చెందిన అమ్మిరి శెట్టి కిషన్ రావు అనారోగ్యంతో మృతి చెందారు ఆయన చొప్పదండి పట్టణంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా సేవలను అందించి బదిలీపై కరీంనగర్ జిల్లాలో పనిచేసి 35 సంవత్సరాల కు పైగా విశిష్ట సేవలను అందించి ఎందరో విద్యార్థులను ఉన్నతులుగా ఎదిగేందుకు కృషి చేశారు ఆయన మృతిని పలువురు జీర్ణించుకోవడం లేదు ఆయన మృతి పట్ల సంతాపాన్ని తెలిపారు ఈ సందర్భంగా ట్రస్మ మండల శాఖ అధ్యక్షులు గుర్రమానందరెడ్డి ఉపాధ్యాయ సంఘం నాయకులు మేడి చంద్రయ్య గౌడ్ తదితరులు సంతాపం తెలిపారు శ్రీవాణి తెలుగు పండిత కళాశాల పూర్వ విద్యార్థులు ఆయన మృతి పట్ల సంతాపాన్ని తెలిపారు

## సిపిఎం మండల కార్యదర్శిగా పెంజర్ల సైదులు

కట్టంగూర్,నవంబర్ 20, ప్రభాతవార్త



సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గా 3వసారి ఏకగ్రీవంగా ఎన్నిక సిపిఎం పార్టీ కట్టంగూరు 8వ మండల మహాసభ ఇస్మాయిల్ పల్లి గ్రామం లో జరిగింది. పార్టీ 8 వ మండల మహాసభలో మండల కార్యదర్శి గా 3వ సారి పెంజర్ల సైదులు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల కమిటీ సభ్యులు గా 19 మందిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సైదులు మాట్లా డుతూ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కై,,, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల పై ఎప్పటికప్పుడు ప్రజలను ఉద్యమా ల వైపు మళ్లిస్తూ ధరణి సమస్యల పై, ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం రేషన్ కార్డు ల కోసం పోరాటలు చేస్తూ ప్రజలను ప్రజా ఉద్యమాల వైపు మళ్లిస్తూ మండలం లో పార్టీ నీ బలోపేతం చేస్తామని సమావేశం తీర్మానం చేయడం జరిగింది.

## అక్రమ నిర్బంధాలు హేయమైన చర్య

..ఎల్‌హెచ్‌పిఎస్

తిరుమలగిరి(సాగర్),20నవంబర్,ప్రభాతవార్త:

లగచర్ల ఫార్మా బాధితులకు అండగా నిలబడి పోరాటం చేస్తే పోలీసులు అక్రమ నిర్బంధాలు చేయడం హేమైన చర్య అని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు ధరావత్ హరినాయక్ అన్నారు. బుధవారం ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా,మండల నాయకులను పోలీసులు అక్రమంగా ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా హరినాయక్ మాట్లాడుతూ ఫార్మా బాధితులకు అండగా నిలబడిన వారిని పోలీసులు అక్రమ అరెస్టులు చేసి ఉద్యమాన్ని ఆపలేరని ,దీనిని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.ఫార్మాకంపెనీ నిర్మాణం కారణంగా కాలుష్యంతో అక్కడి ప్రజల జీవితాలు అగమవుతాయని అన్నారు.సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎస్సీ ,ఎస్టీ మహిళలపై చేస్తున్న దమనకాండను రాష్ట్ర ప్రజానీకమంతా గమనిస్తుందని మండిపడ్డారు.ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపించి గిరిజనులకు న్యాయం చేయాలని కమీషన్‌ను కోరారు.ఎస్సీ,ఎస్టీలకు అన్యాయం జరిగితే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకోమని,పెద్ద ఎత్తున ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర కమిటీ తరుపున ఉద్యమాన్ని చేపడతామని తెలిపారు.అరెస్టు అయినవారిలో గిరిజన సంఘం నాయకులు శంకర్‌నాయక్,లక్ష్మణ్ నాయక్; రమేష్ నాయక్,తదితరులు ఉన్నారు.

## టిఎస్ యు.టి.ఎఫ్ గుండ్లపల్లి నూతన మండల కమిటీ ఎన్నిక

**డిండి, నవంబర్ 20 ప్రభాతవార్త** గుండ్లపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ నూతన కమిటీని మంగళవారం సాయంత్రం జరిగిన మండల మహాసభలో ఎకగ్రీవంగా ఎన్ను కోవడమైంది. మండల అధ్యక్షులుగా గండమల్ల రామారావు, ప్రధాన కార్యదర్శిగా పవన్ నారోజు, ఉపాధ్యక్షులుగా కె. హరిలాల్,ఎం. సుజాత, కోశాధి కారిగా వి.శ్రీనయ్య,ఎఫ్.డబ్ల్యూ.ఎఫ్ కన్వీనర్ గా ఎండి ఖాజా రహమతుల్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా,ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి,జిల్లా సాంస్కృతిక కన్వీనర్ గిరి యాదయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ నూతన కమిటీకి అభినందనలు తెలుపుతూ, డీఎస్సీ 2024లో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయుల జాయినింగ్ తేదీ పై క్లారిఫికేషన్ ఇచ్చి,వారి మొదటి నెల వేతనాలు త్వరగా అందేలాగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమానికి మాజీ అధ్యక్షులు తిరుపతయ్య, సుధాకర్,సీనియర్ నాయకులు బి.యాదయ్య, పూర్య నాయక్, ధనమ్మ,రాంబాబు,బుజ్జిరాణి,షాహీన్ మరియు నూతన ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సుకోసం నిరంతరం కృషి చేద్దాం

నార్కట్‌పల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త



అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాప్రతినిధులు మరియు నాయకుల ఏకైక కర్తవ్యం ప్రజాశ్రేయస్సే నని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.బుధవారం నార్కట్‌పల్లి మండల సిపిఎం పార్టీ నూతన కార్యదర్శిగా ఎన్నికైన చింతపల్లి బయ్యన్నను ఆయన పట్టణ కేంద్రంలో కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి సహకారం అందించాలని అన్నారు.కార్యక్రమంలో జిల్లా, మండల, పట్టణ నాయకులు, ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆంజనేయ మాలాధరులకు అన్నదానం

**నార్కట్‌పల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త** పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో గురుస్వామి మట్టిపల్లి యాదగిరి ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో ప్రతి రోజు మధ్యాహ్నం దాదాపు 200 మంది అయ్యప్ప ఆంజనేయస్వామి దీక్షాధరులకు భిక్ష ఏర్పాటు చేస్తున్నారు.కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణ కేంద్రానికి చెందిన దోసపాటి ప్రసాద్ విశాలి తమ దాతృత్వంతో బుధవారం భిక్ష ఏర్పాటు చేశారు.అన్నదాతలకు స్వాములు శాలువాలతో సన్మానించి ఆశీస్సులు అందించారు.కార్యక్రమంలో దోసపాటి విష్ణుమూర్తి, రఘు, బుర్గు జనార్ధన్, అమరవాది రాములు, పసునూరి శ్రీనివాస్, ఐతరాజు రమేష్, బొాశెట్టి శ్రీనివాస్,అయ్యప్ప,ఆంజనేయస్వామి మాలాధరులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు ఆపి ఇచ్చిన హామీలను అమలు చేయండి

మల్యాల/ప్రభాతవార్త

వేములవాడకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం సబబు కాదని మల్యాల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్ అన్నారు, సీఎం పర్యటన కోసం మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని ఆయన విమర్శించారు, ఇప్పటికైనా అక్రమ అరెస్టులను ఆపి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు,

## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ లో ప్రతిభ చాటిన గురుకుల విద్యార్థులు

మల్యాల/ప్రభాతవార్త




జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెట్ పల్లిలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో మల్యాల మండలంలోని తాటి పల్లి బాలికల గురుకుల పాఠశాల చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు, అండర్ 12 విభాగం లాంగ్ జంపులో పాఠశాలకు చెందిన ఏడవ తరగతి విద్యార్థి హర్షిత రెండవ స్థానం సంపాదించింది, అండర్ 10 విభాగం 100 మీటర్ల పోటీలలో ఐదవ తరగతి విద్యార్థి దేవి , అండర్ 12 విభాగం 400 మీటర్లు ఏడవ తరగతి విద్యార్థి కీర్తిక లు జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానం సాధించారు, ఈ మేరకు బుధవారం పాఠశాల ప్రిన్సిపాల్ మానస విద్యార్థులను అభినందించారు,

## సైనిక్ గురుకుల పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాలు

చొప్పదండి ప్రభాతవార్త




మండల పరిధిలోని రుక్మాపూర్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల సైనిక్ పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించారు పాఠశాల డైరెక్టర్ కర్నల్ కె. సి. రావు గ, ప్రిన్సిపాల్ కాళహస్తి , వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ లైబ్రేరియన్ సుధాకర్ రెడ్డి, రమేష్ సూపరిం టెండెంట్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలోని నైపుణ్యము క్రియాశీలత వెలికి వచ్చి జిజ్ఞాస ఆసక్తి అలవడుతుందని అన్నారు.గత వారం రోజులుగా నిర్వహించిన క్విజ్ ఉపన్యాస వ్యాసరచన పెయింటింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్, డైరెక్టర్, వైస్ ప్రిన్సిపల్ బహుమతులను ప్రధానం చేశారు

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

చందుర్తి, ప్రభాతవార్త.



మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని మధ్యాహ్న భోజన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్, ఎంపిడిఓ, ఎంఈఓలకు మధ్యాహ్న భోజన కార్మికులు బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, 9వ తరగతి, 10వ తరగతి విద్యార్థుల బిల్లులు వెంటనే విడుదల చేయాలని అన్నారు. సంవత్సరాల తరబడి బిల్లులు పెండింగ్‌లో ఉండటం మూలంగా లక్షల కొద్ది అప్పులు చేసి, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెడుతున్న నెల నెల బిల్లులు రావడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో మధ్యాహ్న భోజన కార్మికులకు పది వేల జీతం స్తానని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు కేరళ ప్రభుత్వం చెల్లిస్తున్నట్లుగా నెలకు 26వేల వేతనం తెలంగాణ ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి మూడు సార్లు నిత్యవసర సరుకుల ధరలను పెంచి మోయలేని భారాన్ని మోపిందన్నారు. పిల్లలకు వంట చేయలేని పరిస్థితిలో మధ్యాహ్న భోజన కార్మికులు ఉన్నారన్నారు. గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వమే సరఫరా చేసి, నెలకు పది వేల జీతం ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. సమస్యలు పరిష్కరించకుంటే డిసెంబర్ 10, 11 తేదీలలో టోకెన్ సమ్మెకు వెళ్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో మర్రి విజయ, చిలుక లక్ష్మి, లింగంపల్లి లక్ష్మి, పద్మ, భాగ్యవ్వ, రజిత, రేణుక, సత్తయ్య, లక్ష్మి, విజయ తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## సిఎం పర్యటన నేపథ్యంలో మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్

చందుర్తి, ప్రభాతవార్త.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటామని తాజా మాజీ సర్పంచ్‌లు పిలుపునివ్వగా ముందస్తుగా మాజీ సర్పంచ్‌లను పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. బుధవారం వేకువజామునే పోలీసులు మాజీ సర్పంచ్‌లను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అప్పులు చేసి అభివృద్ధి పనులు చేయగా, గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల పాలై గ్రామాల్లో తిరగలేక పోతున్నామన్నారు. పెండింగ్ బిల్లులను చెల్లించి తమను ఆదుకోవాలని గత కొన్ని రోజులుగా నిరసనలు తెలుపుతున్న రాష్ట్ర ప్రభుత్వం తమల్ని పట్టించుకోవడం లేదని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డిని అడ్డుకొని నిరసన తెలిపి గోడు వినిపించాలని చూస్తున్న తమను ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయమని అన్నారు. ప్రభుత్వం వెంటనే తమ పెండింగ్ బిల్లులను చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన వారిలో మాజీ సర్పంచ్‌లు దుమ్ము ఆనంద్, లింగంపల్లి కరుణాకర్, లక్ష్మినారాయణ, కమలాకర్ రావు, నాయకులు సిరికొండ శ్రీనివాస్, ఏనుగుల శ్రీనివాస్, చిలుక పెంటయ్య, బత్తుల కమలాకర్, మ్యాకల పర్శ రాములు తదితరులున్నారు.

## తాజా మాజీ సర్పంచ్‌ల అరెస్ట్

కొనరావుపేట, ప్రభాతవార్త.



సిఎం రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన సందర్భంగా కొనరావుపేట మండలంలోని తాజా మాజీ సర్పంచ్‌లను బుధవారం పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ సిఎంను కలిసేందుకు నమ్మించి, పాసులు ఇచ్చారని, ఆ తర్వాత అక్రమ అరెస్ట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులో జాప్యాన్ని నిరసిస్తూ సిఎం రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటనను అడ్డుకుంటామన్న పిలుపులతో పోలీస్ స్టేషన్‌కు తరలించారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పులు చేసి, బంగారం తాకట్టు పెట్టి గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల పాలై గ్రామాల్లో తిరగలేక పోతున్నామని, పెండింగ్ బిల్లులను చెల్లించి తమను ఆదుకోవాలని, గత కొన్ని రోజులుగా నిరసన తెలుపుతున్న రాష్ట్ర ప్రభుత్వం తమల్ని పట్టించుకోవడం లేదని, వేములవాడకు వచ్చిన సిఎం రేవంత్ రెడ్డిని కలిసి తమ గోడును వెల్లబుచ్చుకోవాలని చూస్తున్న తమను అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయమని అన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించి, ఆదుకోవాలని కోరారు.

## తాజా మాజీ సర్పంచ్‌ల అరెస్ట్

కొనరావుపేట, ప్రభాతవార్త.

సిఎం రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన సందర్భంగా కొనరావుపేట మండలంలోని తాజా మాజీ సర్పంచ్‌లను బుధవారం పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ సిఎంను కలిసేందుకు నమ్మించి, పాసులు ఇచ్చారని, ఆ తర్వాత అక్రమ అరెస్ట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులో జాప్యాన్ని నిరసిస్తూ సిఎం రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటనను అడ్డుకుంటామన్న పిలుపులతో పోలీస్ స్టేషన్‌కు తరలించారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పులు చేసి, బంగారం తాకట్టు పెట్టి గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల పాలై గ్రామాల్లో తిరగలేక పోతున్నామని, పెండింగ్ బిల్లులను చెల్లించి తమను ఆదుకోవాలని, గత కొన్ని రోజులుగా నిరసన తెలుపుతున్న రాష్ట్ర ప్రభుత్వం తమల్ని పట్టించుకోవడం లేదని, వేములవాడకు వచ్చిన సిఎం రేవంత్ రెడ్డిని కలిసి తమ గోడును వెల్లబుచ్చుకోవాలని చూస్తున్న తమను అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయమని అన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించి, ఆదుకోవాలని కోరారు.

## కొనుగోలు కేంద్ర కమిటీ మహిళా సభ్యులను అభినందించి సన్మానం

చిగురుమామిడి, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ టీ సేర్ప్ (ఐకెపి) చిగురుమామిడి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం రోజున ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్నవడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలని, ప్రభుత్వం ఇచ్చే రూ: 2320 తో పాటు 500 బోనస్ అధికంగా ఇస్తామని, ఇట్టి ధాన్యాన్ని మరపట్టించిన అనంతరం అట్టి సన్నధాన్యాన్ని తిరిగి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. కావున రైతులందరూ సన్నబియ్యం పంటను ఎక్కువ సాగు చేయాలని, తద్వారా ఎక్కువ లబ్ది పొందాలని వారు సూచన చేయడం జరిగింది. ఈ సంద్భంగా సక్రమంగా కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్ర మహిళా కమిటీ సభ్యులను అభినందించిన కమిషనర్ శాలువాతో వారిని సత్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గౌరవ కలెక్టర్ పమేలా సత్పతి , అడిషనల్ కలెక్టర్ లక్ష్మికిరణ్, డిఎస్ఓ నరసింగరావు, డిఎం రజినీకాంత్ , తహసీల్దార్ ఎం రమేష్ ,ఎంపిడిఓ బి మధుసూదన్, ఐకెపి డీపీఎం సిహెచ్.ప్రవీణ్, వ్యవసాయ అధికారి నక్క రాజుల నాయుడు, ఏపిఎంలు ఎం.రాజేష్, మట్టెల సంపత్, సీసీలు దెంచనోజు సత్య నారాయణ , సందవేని వెంకటమల్లు, రైతులు కొనుగోలు కమిటీ సభ్యులు, పెనుకల మంజుల, కోనేటి స్వప్న, బట్టు మాధవి తదితరులు పాల్గొనడం జరిగింది.




## రైతన్నను టార్గెట్ చేసిన సైబర్ మోసగాళ్లు

**- పిఎం కిసాన్ పేర అన్నదాతకు టోకరా**

**- వాట్సప్ గ్రూపుల్లో లింక్, యాప్‌తో ముగ్గురి నుంచి డబ్బులు దోచిన వైనం**

కొనరావుపేట, ప్రభాతవార్త.




రైతన్నను సైబర్ మోసగాళ్లు టార్గెట్ చేశారు. పిఎం కిసాన్ పేర ప్రతి ఏటా రైతుల ఖాతాల్లో రెండు సార్లు డబ్బులు జమా అవుతుంటాయి. అయితే దీన్ని అదునుగా చేసుకున్న సైబర్ మోసగాళ్లు రైతుల ఖాతాల్లోని డబ్బును దోచేందుకు కన్నేశారు. వాట్సప్‌లో పిఎం కిసాన్ యాప్‌ను పంపిస్తూ సైబర్ నేరగాళ్లు ఆర్థిక మోసానికి తెగబడ్డారు. ఈ నేపథ్యంలో కొనరావుపేట మండలంలో ముగ్గురు రైతుల నుంచి సైబర్ నేరగాళ్లు డబ్బు దోచారు. పిఎం కిసాన్‌కు సంబంధించిన డబ్బు జమా వివరాలను తెలుసుకోవాలంటే ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, ఇన్‌స్టాల్ చేయాలని వాట్సప్ గ్రూపుల్లో రాగా, మండలానికి చెందిన ముగ్గురు రైతులు యాప్‌ను ఓపెన్ చేయగా ఒకరి నుంచి 32వేల రూపాయలు, మరో నుంచి 57వేల రూపాయలు, ఇంకొకరి నుంచి 70వేల రూపాయలను సైబర్ నేరగాళ్లు దోచారు. అయితే విషయాన్ని బ్యాంక్ అధికారులకు తెలియజేయగా, అమౌంట్ ట్రాన్స్‌ఫర్ అయ్యిందని, ట్రాన్స్‌ఫర్ అయిన అకౌంట్ నుంచి సైబర్ నేరగాళ్లు అప్పటికే డబ్బులు తీసేసుకున్నారని, మేమేమి చేయలేమని బ్యాంక్ అధికారులు బాధితులకు తెలిపారు. అయితే విషయం అందరికీ తెలిస్తే అవమానంగా ఉంటుందని భావించిన బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. పిఎం కిసాన్ పేర వాట్సప్ గ్రూపుల్లో వస్తున్న యాప్‌ను ఎవరూ ఓపెన్ చేసి, మోసపోవద్దని బాధితులు తెలిపారు.

## ఉద్యోగికి బదిలీ సహజం

**- బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం**

చందుర్తి, ప్రభాతవార్త.



ఉద్యోగికి బదిలీ అనేది సహజమని ప్రధానోపాధ్యాయులు సిరిగిరి సంయుక్త రాణి అన్నారు. చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో యాదవ వాడ పాఠశాలలో విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఎదురుగట్ల మహేష్, కైర లింగయ్యలకు పాఠశాల ఆవరణలో బుధవారం ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైనదని, సమాజాన్ని మార్చడం కోసం చదువు ఆయుధంలా పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రేగొండ సత్యనారాయణ, జోగాపూర్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రాజు, సనుగుల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్, ఉపాధ్యాయులు ఎనుగంటి శ్రీలత, గునుగుల శ్రీనివాస్, పాముల వెంకట్, మమత, శ్రీనివాస్ రెడ్డి, జ్యోత్స్న, గ్రామస్తులు, విద్యార్థులున్నారు.

## నేడు మత్స్య కార్మిక దినోత్సవ వేడుకలు

మంథని రూరల్ ప్రభాతవార్త

ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవ సందర్భంగా నేడు గురువారం మంథని పట్టణంలో మత్స్య పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించనున్నట్లు మంథని మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు పోతరవేణ క్రాంతి కుమార్ తెలిపారు. బోయిన్ పేట నుండి మత్స్య కార్మికులు వృత్తి వేషధారణతో సాంస్కృతిక కార్యక్రమాలతో ర్యాలీగా చౌరస్తా వరకు రానున్నారని మా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మత్స్య కార్మికులు తోపాటు అనుబంధ కుల సంఘాలు వారు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు

# ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

- రైతుల ఖాతాల్లో రెండు రోజుల్లోనే సొమ్ము జమ చెయ్యాలి
- పౌరసరఫరాల శాఖ కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్

చిగురుమామిడి, ప్రభాతవార్త:



రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, వారికి విక్రయ సొమ్ము రెండు రోజుల్లోనే జమ చేస్తున్నామని పౌరసరఫరాల శాఖ కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్ అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో కమిషనర్ డిఎస్.చౌహాన్ మమేకమయ్యారు. వారితో మాట్లాడుతూ ప్రైవేటు వ్యక్తులకు, దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి మోసాలకు తావుండదని వారు అన్నారు. రెండు రోజుల్లోనే చెల్లింపులతో పాటు సన్నవడ్లకు బోనస్ కూడా వస్తుందని అన్నారు. పచ్చిగా ఉన్న ధాన్యాన్ని కోయవద్దని, ధాన్యాన్ని పలుచగా ఆరబెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ధాన్యం తేమశాతాన్ని స్వయంగా పరిశీలించారు. రైతుల నుంచి మెప్పు పొందినందుకు చిగురుమామిడి ఐకెపి సంఘాల సభ్యులు పి.మంజుల, కే.స్వప్న, బి.మాధవిలను అభినందించారు. కల్లాల వద్ద రైతుల హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ట్రైని కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, జిల్లా మేనేజర్ రజనీకాంత్, జిల్లా సహకార అధికారి రామానుజాచారి పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి, కెసిఆర్ ను టచ్ చేసి చూడు..

-ప్రభుత్వానికి దమ్ముంటే పల్లెల్లో లిక్కర్ షాపులను బంద్ చేయాలి..
-రాష్ట్ర మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి
-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు.

మానకొండూర్, ప్రభాతవార్త :

కెసిఆర్ ఆనవాలు లేకుండా చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడం సిగ్గుచేటని, బే షరతుగా రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు డిమాండ్ చేశారు. బుధవారం మానకొండూరు మండల కేంద్రంలో జీవి రామకృష్ణారావు నివాసంలో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల హన్మకొండలో కాళోజి నారాయణరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి ఆ మహనీయులైన ఇందిరా గాంధీ, కాలేజీ నారాయణరావు గురించి కనీసం పది నిమిషాలు కూడా మాట్లాడలేకపోయారని, వారి ఆత్మ శోభిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఏం నెరవేర్చిందని విజయోత్సవ సభ నిర్వహించుకోవడం సిగ్గుచేటు అన్నారు. విజయోత్సవ సభ కాదని, కాంగ్రెస్ సభ అన్నారు. నిర్వహించిన సభలో 22 నిమిషాలు కెసిఆర్ ను తిట్టడం కోసమే రేవంత్ రెడ్డి సభ ఏర్పాటు చేసుకున్నారని ఆరోపించారు. కేటీఆర్, హరీష్ రావు, అన్ని కోల్పోయిన కుటుం బాలకు భరోసాను కల్పిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే కెసిఆర్ ను టచ్ చేసి చూడు అని సవాల్ విసిరారు. కెసిఆర్ సీఎంగా ఉన్నప్పుడు మద్యం బాగా అమ్ముతున్నారని అన్నారు కదా.. ప్రభుత్వానికి దమ్ముంటే రేపటి నుండి లిక్కర్ షాపులను బంద్ చెయ్యాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ రాష్ట్ర మహిళలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని, వెంటనే మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.



తెలంగాణలో కెసిఆర్ ను ముట్టుకునే వారు లేరని స్పష్టం చేశారు. తెలంగాణ అంటేనే కెసిఆర్ అని అలాంటి గొప్ప నేతపై రేవంత్ రెడ్డి విమర్శించడం సరైంది కాదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రియల్ ఎస్టేట్ మొత్తం పడిపోయిందని, రెవెన్యూ దెబ్బతిన్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 11 మాసాలైనా ప్రజలకు ఏం మేలు జరగలేద న్నారు. ఈ సమావేశంలో.. మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మండల టిఆర్ఎస్ నాయకులు శాతరాజు యాదగిరి, పిట్టల మధు, నెల్లి మురళి, పిండి సందీప్, రఘు, పురం అనిల్, గడ్డం సంపత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీనుబాబు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం కాసర్ల గడ్డకు చెందిన పింగిలి దేవేందర్ రెడ్డి దేవిక దంపతుల కుమార్తె దివ్య రెడ్డి, చిదురాల సురేందర్ రెడ్డి త్రివేణి దంపతుల కుమారుడు పవన్ కల్యాణ్ రెడ్డి వివాహ వేడుకలు బుధవారం మండల కేంద్రంలోని పంక్షన్ హాల్‌లో నిర్వహించగా, ఈ వేడుకల్లో కాంగ్రెస్ యువ నాయకుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట మాజీ జడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, కాంగ్రెస్ నాయకులు బియ్యాని శివకుమార్, ఆరెల్లి కొంరయ్య గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, తూటి రఫీ, కోల విజయ్ గౌడ్ తదితరులున్నారు.

## పదవ తరగతి ప్రత్యేక తరగతులను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త



ఈనెల 4వ తేదీ నుండి ప్రారంభమైన పదవ తరగతి సాయంత్రం ప్రత్యేక తరగతులను జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హై స్కూల్ లో జిల్లా విద్యాధికారి బి జగన్మోహన్ రెడ్డి తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు సమ్మేటివ్ అసెస్మెంట్ 1 (ఎస్ఏ1)ఫలితాలను విద్యార్థుల అడిగి తెలుసుకున్నారు తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులను కష్టపడి చదవాలని వారన్నారు డిసెంబర్ నెల ఆఖరి వరకు సిలబస్ పూర్తి చేయాలని వారు కోరారు విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ అందరూ పాఠశాలకు గైర్హాజరు కాకూడదని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ సైన్స్ ఉపాధ్యాయులు ఆనందరావు విద్యదేవి పాల్గొన్నారు

## కలెక్టర్ ను కలిసిన సింగరేణి డైరెక్టర్

రామగిరి ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను సింగరేణి సంస్థ ప్రాజెక్ట్స్, ప్లానింగ్ అండ్ పర్సనల్ డైరెక్టర్ జి.వెంకటేశ్వర రెడ్డి, కార్పొరేట్ ఎస్టేట్స్ విభాగం జనరల్ మేనేజర్ నలజాల రాధాకృష్ణతో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకటేశ్వర రెడ్డి, కలెక్టర్ ని శాలువాతో సన్మానించారు. అనంతరం సింగరేణి సంస్థ రామగుండం1 మరియు రామగుండం3 ఏరియాల ప్రాజెక్టుల విస్తరణ కోసం కావాల్సిన భూసేకరణకు సంబంధించిన విషయాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఆర్జీ3 జీఎం నరేంద్ర సుధాకరరావు, అర్జీ1 జీఎం డి.లలిత్ కు మార్ , ఏరియాఎస్టేట్స్ విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త

## సమన్వయంతో వరి ధాన్యం సేకరణ చేపట్టాలి

-ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథనిరూరల్‌ప్రభాతవార్త:



వరి ధాన్యం కొనుగోళ్లను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున సమన్వయంతో ధాన్యం సేకరణ చేపట్టాలని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంథని మండలం ఆరెందగ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘ డైరెక్టర్ పెద్దిరాజు ప్రభాకర్, మల్లారం కేంద్రాన్ని డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్, నాగెపల్లి, అడవిసోమన్ పల్లి, చిన్నఓదాల కేంద్రాలను సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అధికారులు, సెంటర్ ఇన్చార్జీలు, రైతులు, హమాలీలు, లారీ యజమానులు సమయ్వంతో వ్యవహరించి కొనుగోళ్లు సజావుగా సాగేలా సహకరించాలని కోరారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ కు రూ.2320, సాధారణ రకానికి రూ.2300, సన్న రకానికి అదనంగా రూ.500బోనస్ పొందాలని కోరారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించి వెనువెంటనే ట్యాబ్ లో నమోదు చేయాలని సెంటర్ ఇన్ చార్జీలు, ట్యాబ్ ఆపరేటర్ల కు సూచించారు. ఈ కార్యక్రమాల్లో సంఘ డైరెక్టర్లు సిరిమూర్తి ఓదెలు, ఉడుత మాధవిపర్వతాల్ యాదవ్, నాయకులు కుడుదుల వెంకన్న, పేరవేన లింగయ్య, ఊట్ల అనిల్, గూడ శ్రీనివాస్, మహేందర్, తోటపల్లి గట్టయ్య, రవి, గడ్డం మల్లయ్య, కొటారి బాపు, జనగామ సదువలి, మండపు మధు, కుంభం సమ్మిరెడ్డి, గట్టు సంజీవ్, నాగుల రాజయ్య, మోత్కు బాపు, సంతోష్, రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## సన్న వడ్లకు బోనస్‌తో రైతుల్లో సంతోషం

మంథనిరూరల్‌ప్రభాతవార్త:



ఎక్లాస్పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిన ప్రకారం రైతులకు మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు బోనస్ అందడంతో రైతులు సంతోషం వ్యక్తం చేసారు. రైతులుఎన్నికల మ్యానిపెస్టో కమిటీ చైర్మన్, ఐటి పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్, ఐఎన్టియుసి జాతీయ కార్యదర్శి పేరావేనా లింగయ్య,యాదవ్ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం,మాజీ ఎంపీటీసీ పెండ్లి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చెన్నావేనా సదానందం,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అర్థం సదానందం, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు ఆర్ల నారాయణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాధారపు నితీష్,కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు నాంపల్లి సతీష్, మాజీ వార్డ్ సభ్యులు నల్ల రాజశేఖర్,ఎన్ఎస్ యు ఐ జిల్లా సెక్రటరీ ఆర్ల వికిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండిగా సురేష్, నాంపల్లి శ్యామ్,యూత్ నాయకులు బూడిద రమేష్,జంజర్ల రాకేష్,ఆర్ల భాస్కర్, శ్రవణ్, శ్రీను,రైతులు, తదితరులుపాల్గొన్నారు.

# డంపర్ ఆపరేటర్లను పట్టించుకునేదేవరు..?

### ఆర్జి రీజియన్ డి గ్రేడ్ ఈపి ఆపరేటర్ల ఆవేదన

రామగిరి ప్రభాతవార్త:



సింగరేణి ఉత్పత్తి ఉత్పాదకత సాధించడంలో డంపర్ ఆపరేటర్లుగా రాత్రింబవళ్ల అహర్నిశలు శ్రమిస్తు నాలుగేళ్లుగా సీ గ్రేడ్ ఇవ్వాలని కాళ్ల అరిగేలా తిరుగుతున్నప్పటికీ రామగుండం రీజియన్ డి గ్రేడ్ ఆపరేటర్లను పట్టించుకునే నాధుడే కరువయ్యారని డి గ్రేడ్ ఆపరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆర్ జి త్రీ ఏరియాలోని ఓసీ టు గనిలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఆపరేటర్లు తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం డి గ్రేడ్ ఆపరేటర్లు మాట్లాడుతూ సింగరేణి చరిత్రలోనే డీ గ్రేడ్ ఆపరేటర్లకు సీ గ్రేడ్ పొందడంలో ఇంతటి జాప్యం జరిగిన సందర్భాలు లేవని వారు స్పష్టం చేశారు. ప్రస్తుతం సెప్టెంబర్ నుండి బి గ్రేడ్ లో ఉండాల్సిన వాళ్ళు కానీ కనీసం సీ గ్రేడు రాక తీవ్రమైన అన్యాయానికి , శ్రమ దోపిడీకి గురవు తున్నామని వారు నిట్టూర్చారు. గత నాలుగేళ్లుగా కార్మిక సంఘాల చుట్టూ, యాజ మాన్యం చుట్టూ కాళ్ల అరిగేలా తిరుగుతు న్నప్పటికీ రేపు, మాపు అంటూ తిప్పించు కుంటున్నారే తప్ప మాకు న్యాయం చేయడం లేదన్నారు. సంస్థ వ్యాపితంగా అన్ని ఏరియాలలో మాకంటే తర్వాత రిక్రూట్ అయిన వాళ్లకు నిర్దేశించిన సమయానికి సీ గ్రేడ్ ప్రమోషన్ వచ్చిందన్నారు.సింగరేణి నిర్దేశించిన టోటల్ ఉత్పత్తిలో సింహభాగం ఉత్పత్తినీ సాధిస్తున్నది రామగుండం రీజియన్ ఆపరేటర్లేనని,అలాంటి మాపైన సింగరేణి యాజమాన్యం ఎందుకు సవితి తల్లి ప్రేమను కనబరుస్తుందో అర్థం కావడం లేదన్నారు. గతంలో ఆలస్యమైన ఆపరేటర్లకు బ్యాక్ డేట్ తో సీ గ్రేడ్ ప్రమోషన్లు ఇచ్చినందున మాకు కూడా 2021 సెప్టెంబర్ మాసం నుండే సీ గ్రేడ్ ప్రమోషన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బ్యాక్ డేట్ తో సీ గ్రేడ్ ఇవ్వకుంటే భవిష్యత్తులో బి గ్రేడ్ కోసం మరిన్ని సంవత్సరాలు కాలయాపన జరిగి మరో మారు తీవ్రమైన నష్టానికి , అన్యాయానికి గురికావాల్సి వస్తుందని వారు స్పష్టం చేశారు. సింగరేణి యాజమాన్యం పైన, గుర్తింపు సంఘం పైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా రేపటి స్ట్రక్చర్ సమావేశాల్లో బ్యాక్ డేట్ తో సీ గ్రేడ్ ఇవ్వాలని మరో మారు వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం ఆర్ సి రెడ్డి,ఆపరేటర్ ప్రతినిధులు బుడిగే క్రాంతి కుమార్, పూజారి కిరణ్, చంద్రమోళి, సంజీవ్, అజీజ్, శ్రీనివాసరావు, అశోక్, రాజశేఖర్, రాజకుమార్, షా, సత్తయ్య, రమేష్,రాజు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి బోనాల్లో దాసరి ఉష

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలోని పుసాల లో రజక సంఘం వారి ఆధ్వర్యంలో నడుస్తున్న పోచమ్మ తల్లి బోనాల పండుగలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకురాలు దాసరి ఉష పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉష బోనాల ఉత్సవాల్లో పాల్గొని రజక సంఘం కులస్తులందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు . రజక సంఘం ఆధ్వర్యంలో ఉష ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు స్వామి, రాజేష్, బిఆర్ఎస్ నాయకులు వెంకటేష్, భూమేష్, స్వామి, లత , అరుణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రజా పాలన విజయోత్సవాలపై కళాబృందల ప్రదర్శన

ప్రభాతవార్త ఎలిగేడు



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవం సందర్భంగా బుధవారం దూళికట్ట లాలపల్లి భూపతిపూర్ గ్రామాల్లో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం చే ఆరు గ్యారంటీల అములు ప్రజా సంక్షేమ పథకాలపై కళాబృందం చే ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు 19 నుండి డిసెంబర్ 17 వరకు జిల్లావ్యాప్తంగా విజయోత్సవ యాత్ర నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో కళాకారులు ఇల్లందుల మల్లేశం గౌడ్ స్నేహలత బుర్ర శంకర్ గౌడ్ సలీంద్ర రాజన్న వెంకటస్వామి శ్రీనివాస్ స్వప్న రేణుక సరిత శ్రీవల్లిలతోపాటు ప్రజలు పాల్గొన్నారు .

## సీఎం రేవంత్ రెడ్డి సభకు తరలిన పార్టీ శ్రేణులు, ప్రజలు

తంగళ్ళపల్లి,నవంబర్ 20,ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన సందర్భంగా తంగళ్ళపల్లి మండలం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు,ప్రజలు భారీగా తరలి వెళ్లారు.తంగళ్ళపల్లి నుంచి వేములవాడ వరకు భారీ ర్యాలీతో వెళ్లి బహిరంగ సభకు హాజరయ్యారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వెల్లడించారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన శ్రీనుబాబు

మంథని ప్రభాతవార్త:

మంథని డివిజన్‌లోని వివిధ మండలాలో పలు వివాహ కార్యక్రమాలకు హాజరైన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీనుబాబు నూతన వధూవరులను ఆశీర్వదించారు. బుధవారం కమాన్పూర్ మండలంలోని గుండారం గ్రామములో పిడుగు అఖిల సాయి గణేష్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదిం చారు. అదేవిధంగా కడారి సత్తయ్య కుమార్తె వివాహ వేడుకల్లో సెంటనరీ కాలనీలో రొంపికుంట గ్రామానికి చెందిన కొల శ్రవణ్ గౌడ్ సుష్మా వివాహ వేడుకల్లో పాల్గొనీ నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## వరి కొయ్యలు కాల్చకూడదు

పెగడపల్లి- ప్రభాతవార్త:



మండలంలోని ఆరవెల్లి, మద్దులపల్లి వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను వ్యవసాయ అధికారి శ్రీకాంత్ బుదవారం పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. రైతుల వరి కొయ్యలు కాల్చకూడదని కాల్చితే జరిగే అనర్థాలను రైతులకు వివరించారు. వరొ కొయ్యలు కాల్చుటం ద్వారా భూమిలో ఉండే ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశించి పంటకు హాని కలుగుతుందన్నారు. వరి కొయ్యలు కాల్చకుండా ఒకే సారి నీరు పెట్టి కలియ దున్ని ఎకరానికి 50 కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్ వేసినచో భూమి లోని పోషకాలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈవో పవన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ అపరేట్లకు అవగహన

పెగడపల్లి- ప్రభాతవార్త :

మండలంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అన్‌లైన్ చేయుటకు కంప్యూటర్లు సిద్ధం చేసినట్లు ఎంపిడివో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మొత్తం 15154 కుటుంభాల వివరాలు అన్‌లైన్ చేయుటకై 25 మంది కంప్యూటర్ అపరేటర్లు, 15 కంప్యూటర్లు సిద్ధం చేసినట్లు తెలిపారు. వివరాలను ఎలా నమోదు చేయాలో సిబ్బ ందికి, అపరేటర్లకు అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో మహేంధర్, ఎపివో అనీల్, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏబిసిడి వర్గీకరణలో మాలలకు అన్యాయం

### - తెలంగాణ రాష్ట్ర మాల అధ్యక్షుడు పిల్లి సుధాకర్ చేపట్టిన పాదయాత్రకు తంగళ్ళపల్లిలో ఘన స్వాగతం

తంగళ్ళపల్లి,నవంబర్ 20,ప్రభాతవార్త:



రిజర్వేషన్ కేటగిరి తితీదిదీ వర్గీకరణలో మాలలకు జరిగిన అన్యాయానికై తెలంగాణ రాష్ట్ర మాలాధ్యక్షుడు పిల్లి సుధాకర్ చేపట్టిన పాదయాత్ర తంగళ్ళపల్లి మానేరు బ్రిడ్జి వద్దకు చేరుకోగా తంగళ్ళపల్లి మండల మాలలు భారీ సంఖ్యలో హాజరై రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్ చేస్తున్న పాదయాత్రకు ఘన స్వాగతం పలికారు.ఈ పాదయాత్రలో సుధాకర్ తో కలిసి వారు నడిచారు. వర్గీకరణలో మాలలకు జరిగిన అన్యాయాన్ని ఖండించారు.ఈ పాదయాత్రలో తంగళ్ళపల్లి గ్రామ మాల యువ కమిటీ అధ్యక్షులు గట్టిపెల్లి పరశురాం, ఉపాధ్యక్షులు మ్యాకల సుధీర్,లింగం దేవరాజు, కోశాధికారి లింగం శ్రీనివాస్,మండల నాయకులు లింగం ప్రవీణ్,కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్

రామగిరి ప్రభాతవార్త:

రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం3 మరియు అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు బుధవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 173 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 78 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 22 మంది ఉద్యోగులు హాజరై, 21 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఎస్వోటుజియం జి.రఘుపతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, ఎన్.శ్రీనివాసరావు, డి.పి.ఎం. గుర్రం శ్రీహరి, క్వార్టర్ల విభాగం సిబ్బంది రమ్య, సదయ్య తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన నల్లవెల్లి ఆనంది

రామగిరి ప్రభాతవార్త:



కమాన్పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి ఆనంది 400 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బుధవారం రోజున హనుమకొండలోని జేఎన్ఎం స్టేడియం లో జరిగిన 68వ రాష్ట్రస్థాయి 16 సంవత్సరాల విభాగంలోని 400 మీటర్స్ లో బంగారు పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ఆదిలాబాద్ జిల్లా స్పోర్ట్స్ స్కూల్లో పదో తరగతి చదువుతున్న నల్లబెల్లి ఆనంది ఈ నెలలో లక్నోలో జరిగే ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొన నుంది. ఈ సందర్భంగా కోచ్ రమేష్ ఆమెను అభినందించారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడులు పెన్నుల పంపిణీ

ప్రభాతవార్తఎలిగేడు:



నా నేస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు బైరి పూర్ణచందర్ పుట్టిన రోజును పురస్కరించుకొని ఎలిగేడు సుల్తా న్పూర్ దూళికట్ట నరసాపూర్ పాఠశాలలో ఐదో తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పుట్టినరోజు సందర్భంగా పండ్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో ఉంటే చదువు చెప్పిన ఉపాధ్యాయులకు కన్న తల్లిదండ్రులకు గౌరవం సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో నా నేస్తం ట్రస్ట్ అధ్యక్షులు పెంట శ్రీనివాస్ ట్రస్టు గౌరవాధ్యక్షులు దేవసాని శ్రీనివాస్ బూర్ల వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి వెంగల్దాస్ అశోక్ ఉపాధ్యక్షుడు తానుపర్తి సుధాకర్ రావు కోశాధికారి భూసారపు శ్రీనివాస్ సహాయ కార్యదర్శి వీరగోని లక్ష్మీనారాయణ సభ్యులు రంగు రాములు పల్లెర్ల వీరస్వామి కట్ల సత్యనారాయణ తిట్ల రమేష్ అశోక్ కనకయ్యలతో పాటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# డిసెంబర్ 15లోపు అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్ సరఫరా కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- అంగన్‌వాడీ సెంటర్లకు విద్యుత్ సరఫరాపై రివ్యూ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్ సరఫరా పనులు డిసెంబర్ 15లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అంగన్‌వాడీ సెంటర్లకు విద్యుత్ సరఫరాపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 700లకు పైగా అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్ సరఫరా, ఫ్యాన్, లైట్ మొదలగు సౌకర్యాలు కల్పించాలని, ఈ పనులు డిసెంబర్ 15లోగా పూర్తి చేయాలని, ప్రైవేట్ అంగన్‌వాడీ భవనాలలో సైతం వసతులు కల్పించాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రత్యేక మీటర్లు ఏర్పాటు చేయాలని, దానికి అవసరమైన నిధులు కలెక్టరేట్ నుంచి అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలకు రెండు ఫ్యాన్‌లు, మూడు ట్యూబ్ లైట్లు, ప్లగ్ పాయింట్, వైరింగ్ ఏర్పాట్లు కూడా స్థానిక ఎలక్ట్రీషియన్‌తో చేయించాలని, దీనికి అయ్యే ఖర్చు ప్రతిపాదనలు నవంబర్ 30 నాటికి సమర్పిస్తే వెంటనే మంజూరు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి వేణుగోపాల్ రావు, విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



### నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ

# రక్షణతో ఉత్పత్తి సాధించేలా చర్యలు

**- సింగరేణి డైరెక్టర్ ఇఅండ్ఎం, ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రక్షణతో ఉత్పత్తి సాధించేలా చర్యలు తీసుకోవాలని సింగరేణి డైరెక్టర్ ఇఅండ్ఎం, ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు అన్నారు. ఓసిపి 3 ప్రాజెక్ట్‌ను డైరెక్టర్ డి.సత్యనారాయణ రావు బుధవారం సందర్శించారు. ఓసిపి 3 ఉత్పత్తికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రాజెక్ట్ వ్యూపాయింట్ ద్వారా పని స్థలాలను పరిశీలించి సూచనలు చేశారు. బొగ్గు అవసరాల దృష్ట్యా రవాణాకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా చూడాలని, లక్ష్యాలను సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. డైరెక్టర్ వెంట ఆర్జీ 2 జీఎం బి.వెంకటయ్య, అధికారులు మధుసూదన్, ఎం.రాముడు, ఎ.నెహ్రూ, నర్సింహ రావు, రాజాజీ, ఎర్రన్న, భారత్ కుమార్, నర్సింగ రావు, షరీఫ్ మహమ్మద్ తదితరులున్నారు.



# కల్లెడ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త:** జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామం నుండి లక్ష్మిపూర్ గుట్రాజుపల్లి వరకు వెళ్లే నూతన బ్రిడ్జి పనులను బుధవారం రోజున జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పరిశీలించడం జరిగింది. నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి పనులకు రూపాయలు నాలుగు కోట్లు కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జి పనులలో నాణ్యత పాటించాలని ఎలాంటి అవకతవకలకు తావివ్వకూడదని బ్రిడ్జి నిర్మాణ పనుల మూలాన ప్రయాణికులు కొంత ఇబ్బంది గురవుతున్నారని తొందరగా బ్రిడ్జి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్య శాఖ అధికారి ఆకస్మిక తనిఖీ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి పట్టణ పరిధిలో యందలి వీరాజ్ ఆసుపత్రి, రెహమాన్ డెంటల్ ఆసుపత్రులను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ధరల పట్టిక, డాక్టర్ వివరాలు, సిబ్బంది వివరాలు, బయో మెడికల్ మెనేజ్మెంట్, శానిటేషన్, ఈక్విపమెంట్స్, రికార్డ్స్‌ను పరిశీలించారు. తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 2010 ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారితోపాటు డాక్టర్ బి.శ్రీరాములు, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డెమో పాల్గొన్నారు.



# కేసీఆర్ అసెంబ్లీకి రా లెక్క తేల్చుకుందాం

మొదటి పేజి తరువాయి..



కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో లక్ష కోట్లు మింగి కెసిఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నాడని అన్నారు. రంగ నాయక సాగర్ ప్రాజెక్ట్ లెక్కలన్ని తీసి హరీష్ రావు సంగతి తెలుస్తానన్నారు. కెసిఆర్ ఎంత ఉరుకుతాడో చూస్తానని అన్నారు. కెసిఆర్ అసెంబ్లీకి వస్తే వాస్తవాలు మాట్లాడుకుందామన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యవసాయ లెక్కలన్ని చెబుతాడని మాట్లాడారు. బావ కళ్లల్లో ఆనందం కోసం బామ్మర్ధి తహతహలాడుతున్నాడని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక పదేళ్ల కాలంలో కెసిఆర్ ప్రభుత్వం దోచుకునేంత దోచుకుందన్నారు. ఏడు లక్షల కోట్ల అప్పు చేసి తెలంగాణను దివాలా తీశారని మండిపడ్డారు. ఎక్కడికి వెళ్లినా కోటలు దాటే మాటలే తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. గుడి మెట్లపై ఉండి రాజన్న ఆలయాన్ని 500 కోట్ల అభివృద్ధి చేస్తానన్న కెసిఆర్ దేవునికి శఠగోపం పెట్టాడన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పిసిసి హోదాలో స్వామివారిని దర్శించుకొని అధికారంలోకి రాగానే ఆలయయ అభివృద్ధి చేస్తానని చెప్పానని, ఇచ్చిన మాట ప్రకారం రాజన్న ఆలయాన్ని 76 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి భూమి పూజ చేశామని, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామన్నారు. 10 సంవత్సరాల కాలంలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చావో ఎల్బీ స్టేడియంలో బహిరంగ చర్చ పెడతాం దమ్ముంటే కెసిఆర్ రావాలని సవాల్ విసిరారు. రెండు పర్యాయాలు బిఆర్ఎస్‌ను గెలిపిస్తే ఆ ఎంపీ ఏం చేయలేకపోయాడన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీగా ఆనాడు పొన్నం ప్రభాకర్ గెలవడంతో తెలంగాణ కోసం పార్లమెంట్‌లో కొట్లాడి తెలంగాణ సాధించాడని అన్నారు. ఇప్పుడున్న ఎంపీ కేంద్ర మంత్రిగా ఉన్న జిల్లాకు ఏమీ చేయలేదన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో 20లక్షల కోట్లు ఖర్చు చేసిన రాజన్న ఆలయాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేదో చెప్పాలన్నారు. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీను కృషి ఫలితంగా జిల్లాకు నిధుల వరదలా వస్తున్నాయన్నారు. గల్ఫ్ కార్మికుల కోసం బోర్డు ఏర్పాటుతోపాటు ప్రమాదంలో చనిపోతే ఐదు లక్షల పరిహారం ఇస్తున్నామన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామన్నారు. రంగ నాయక సాగర్ దగ్గర హరీష్ రావుకు ఫాం హౌస్ ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పాలన్నారు. దేశంలో టిఆర్ఎస్ నాయకులకు ప్రత్యేక చట్టం ఉందా అని ప్రశ్నించారు. కొండగల్‌లో ప్రాజెక్ట్ పెడదామంటే అడ్డు పుల్లలు వేస్తున్నారని అన్నారు. భూసేకరణ చేయకపోతే పరిశ్రమలు ఎలా పెడతారని చెప్పాలన్నారు. అధికారులపై దాడి చేస్తే ఊరుకోవాలా తాట తీస్తామన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు ధీటుగా తెలంగాణను అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, దామోదర రాజనరసింహ, మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలున్నారు.



